నిఖార్సయిన వార్తల నిజరూపం

# నేటిధాత్రి ®

20 YEARS ANNIVERSARY
వసంతాల అక్షరోద్యమం
TELUGU DAILY

మంగళవారం 27-08-2024 పేజీలు : 8 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 20 సంచిక : 125 రూ॥ 6.00

20 YEARS ANNIVERSARY నేటిధాత్రి
20 ఏళ్ల వసంతం
మన నేటిధాత్రి వార్త దినపత్రిక అక్షర ప్రయాణం మొదలు పెట్టి 19 ఏళ్లు పూర్తి చేసుకొని
20 వసంతంలో అడుగిడిన శుభ సందర్భాన పాఠకులకు,ప్రకటన కర్తలకు,
శ్రేయోభిలాషులకు ధన్యవాదాలు మీ ఆదరాభిమానాలు ఇలాగే
కొనసాగాలని కోరుకుంటూ...మీ కట్టా రాఘవేంద్రరావు-ఎడిటర్




ఎక్స్‌క్లూసివ్ నేటిధాత్రి exclusive

# హైడ్రాపై ఈటెల హైడ్రామా!

## పదే పదే ఈటెల చిందులు!



చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేంద్రరావు
9063524196, 9908658888

## బీజేపి ఎంపిలంతా భేష్ అంటున్నారు! ఈటెలొక్కడే హైడ్రా వద్దంటున్నాడు!

- బీజేపి ఎంపిలందిరిదీ ఒక దారి!
- ఈటెలొక్కడిదీ మరో దారి!
- ఈటెల మాటల్లో మతలబేంది!
- ఈటెలొక్కడికే కలుగుతున్న నొప్పేమిటి!
- చెరువుల రక్షణ తప్పా!
- ఆక్రమణల కూల్చివేత అన్యాయమా!
- ఉలికిపాటులో వున్న వారికే కలవరపాటు!
- చెరపట్టిన వారిలోనే కనిపిస్తున్న దిగులు.
- పదేళ్లలో భూములు పలహారం చేసుకున్నదెవరు?

## భూములు మింగి బుల్డోజర్లకు భయపడుతున్న వారెవరు?

హైదరాబాద్,నేటిధాత్రి:
హైడ్రా( హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అస్సెట్ మానిటరింగ్ అండ్ ప్రొటెక్షన్ ఎజెన్సీ) తెలంగాణ ప్రజలు ముక్త కంఠంతో ఆహ్వానిస్తున్నారనే చెప్పాలి. తెలంగాణ ఉద్యమ సమయంలో మా భూములు మాకేనని అంటూ కొన్ని లక్షల సార్లు పాటలు పాడిన వారున్నారు. విన్న వారున్నారు. ఆ రోజులు రావాలని ఎదురుచూస్తున్నవారున్నారు. కాని గత బిఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ వచ్చేదాక ఒక పాట పాడింది. వచ్చాక ఒక పాట పాడింది. తెలంగాణ రాకముందు అయ్యోనివా..నువ్వు అవ్వోనివా..అంటూ పాటలు పాడించారు. గుంటూరులో గుంట జాగడితిమా? అంటూ చెప్పారు. తెలంగాణలో ఆక్రమణలకు గురైన చెరువులను రక్షిస్తామన్నారు. హుస్సేన్ సాగర్‌ను మంచినీటి సరస్సును చేస్తామన్నారు. కాని ఏం చేశారు. బిఆర్ఎస్ నాయకులే ఈ పదేళ్లలో చెరువులను చెరపట్టారన్నది తేలిపోతోంది. అంతే కాకుండా ఉమ్మడి రాష్ట్రంలోనే ఆంధ్ర ప్రాంత నాయకులు, రియలెస్టేట్ వ్యాపారులు, సినీ రంగానికి చెందిన ప్రముఖులు ఖాళీ స్థలాలను ఆక్రమించుకున్నారన్న ఆరోపనలు అనేకం వున్నాయి. అందులో భాగమైన ఎన్ కన్వెన్షన్ లాంటి వాటిపై ఎప్పటి నుంచో విమర్శలున్నాయి. చెరువును ఆక్రమించి నాగార్జున ఎన్ కన్వెన్షన్‌ను కట్టారన్నది నిజం. అలాగే ఆంధ్రా ప్రాంతానికి చెందిన ఎంతో మంది చేతుల్లో తెలంగాణకు చెందిన విలువైన భూములు లక్షల ఎకరాల్లో వున్నాయన్నది అందరికీ తెలిసిందే. అప్పటి ప్రభుత్వాలను మేనేజ్ చేసుకొని చెరువులను, ప్రభుత్వ భూములను చెరపట్టారన్నది భహిరంగ రహస్యమే. మరి అలాంటి భూములను రక్షించే కార్యక్రమం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేపట్టడం అందరూ స్వాగతిస్తున్నారు. కాని తెలంగాణలోని పిడికెడు మంది మాత్రం వ్యతిరేకిస్తున్నారు. ఓ వైపు తెలంగాణ మొత్తం హైడ్రాను ఏదో రూపంలో విస్తరించమని ప్రభుత్వాన్ని జిల్లాల నుంచి పెద్దఎత్తున విజ్ఞాపనలు వస్తున్నాయి. కాని కొందరు నాయకులకు మాత్రం హైడ్రా పేరు వింటేనే గుండెల్లో బుల్డోజర్లు పరుగెత్తుతున్నాయి. దాంతో దాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. హైడ్రా మీద ప్రజలను రెచ్చగొట్టే ప్రయత్నాలు కూడా చేస్తున్నారు.

**హైడ్రా పనితీరును చూస్తున్న తెలంగాణ ప్రజలు జరిగిన విద్వంసాన్ని సరిచేయమని పెద్దఎత్తున కోరుతున్నారు.**

ప్రకృతి విధ్వంసానికి కారణమైన వారిని శిక్షించాలని కూడా కోరుతున్నారు. నాయకులు, పలుకుబడి చెందిన వ్యక్తుల చేతుల్లో బంధీలైన చెరువుల చెర విడిపించమని అంటున్నారు. కొందరి కబంధహస్తాలలో చిక్కుకున్న భూములకు విముక్తి కల్పించమని కోరుతున్నారు. ఇంత గొప్ప కార్యక్రమం ప్రజలకు ఎంతో సంతోషాన్నిస్తుంటే, కొందరు నాయకులకు మాత్రం కంటకింపుగా మారింది. అన్యాయం జరుగుతోందని గయ్యిమంటున్నారు. గుండెలు బాధుకుంటున్నారు. కొంపలంటుకుపోయినట్లు గగ్గోలు పెడుతున్నారు. ఆగమాగమౌతున్నారు. తెలంగాణ ఆగమైపోతుందని చిత్రీకరించే దుష్ట పన్నాగం పన్నుతున్నారు. తెలంగాణ అభివృద్ధి కుంటుపడిపోతుందని కలవరపాటును ప్రదర్శిస్తున్నారు. అంతే కాకుండా తాము సుద్దపూసలమన్నట్లు, ప్రజలకు మేలు చేసేందుకే మేమున్నట్లు కలరింగ్ ఇస్తున్నారు. పైగా ఎక్కడ బుల్డోజర్లు తమ మీదకు వస్తాయో? అన్న భయం కనిపిస్తుండడంతో గాయిగాయి చేస్తున్నారు. అలాంటి వారిలో బిజేపి ఎంపి. ఈటెల రాజేందర్ ముందున్నారనే చెప్పాలి. అదేంటో గాని బిజేపిలో వున్న మిగతా ఎంపిలంతా హైడ్రాను సమర్ధిస్తున్నారు. కొనసాగించాలని కోరుతున్నారు. ప్రభుత్వానికి అండగా నిలస్తామని, కేసులు వాదిస్తామని మెదక్ ఎంపి. రఘునందన్‌రావు ప్రకటిస్తున్నారు. భూములు చెరపట్టిన వారిని, చెరువులను చెరిపేసిన వారిని వదిలిపెట్టొద్దని, మధ్యలో ఆపేయొద్దని మిగతా బిజేపి ఎంపిలు కోరుతున్నారు. కాని హైడ్రా వల్ల పేదల ప్రజలకు అన్యాయం జరుగుతుందని ఈటెల రాజేందర్ ఒక్కడే రివర్స్‌లో మాట్లాడుతున్నారు.

**ఏడుగురు బిజేపి ఎంపిలు హైడ్రా పనితీరును అభినందిస్తుంటే, ఒక్క ఈటెల రాజేందర్ మాత్రమే ఎందుకు తప్పు పడుతున్నారన్న సందేహాలు అందరిలోనూ మొదలయ్యాయి.**

ఈటెల రాజేందర్ మాత్రమే ఎందుకు పెడబొబ్బలు పెడుతున్నాడని అందరూ చర్చించుకుంటున్నారు. తెలంగాణ ఉద్యమ కాలం నుంచి, ఆరేళ్ల పాటు మంత్రి పదవిలో వున్న ఎంపి. ఈటెల రాజేందర్ భూముల ఆక్రమణ కేసులోనే బిఆర్ఎస్ పార్టీని వీడాల్సివచ్చింది. ఒక్క మాటలో చెప్పాలంటే బిఆర్ఎస్ నుంచి గెంటివేయబడ్డారు. ఈటెల రాజేందర్‌కు సహజంగానే అతి విశ్వాసం ఎక్కువ. అదే ఆయనను పదే పదే ఇబ్బందులకు గురిచేసినా, ఆయన తీరు మారదు. ఏ భూముల ఆక్రమణ ఆరోపణలతో బిఆర్ఎస్ నుంచి ఈటెల రాజేందర్ బిజేపిలో చేరారు. ఈటెల రాజేందర్‌పై గత ప్రభుత్వం ఆరోపణలు సందించింది. పార్టీ నుంచి పంపించేసింది. కాని పెద్దగా చర్యలు తీసుకోలేదు. కాని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మొదలు పెట్టిన హైడ్రా యజ్ఞం ఖచ్చితంగా ఈటెల భూములపైకి వెళ్తుందన్న సంకేతాలు ఇప్పటికే ఆయనకు చేరాయి. అందుకే ఆయన మిగతా ఎంపిలకు భిన్నంగా ప్రకనటలు చేస్తున్నారు. గాయి గత్తర చేయాలని చూస్తున్నాడు. కోరికోరి కష్టాలు తెచ్చుకోవడం ఈటెల రాజేందర్‌కు అలవాటు. బిఆర్ఎస్‌లో వున్నప్పుడు తన స్ధానాన్ని అతిగా ఊహించుకున్నాడు. పార్టీ నుంచి బైటకు పంపేలా చేసుకున్నాడు. సరిగ్గా ఎన్నికల ముందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో గోక్కున్నాడు. బిజేపిలోకి వచ్చిన తర్వాత బండి సంజయ్‌ను కెలికాడు. అప్పుడు బిజేపిలో వున్న ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి సాయం చేసినా, ఆయనతో కయ్యం పెట్టుకున్నాడు. మొత్తం మీద ఈటెల రాజేందర్ అంటే అయ్యో అనేవాళ్లు లేకుండా చేసుకున్నాడు. స్వయం కృతాపరధాథంతో పదే పదే తనను తాను దిగజార్చుకుంటూ వస్తున్నాడు. హైడ్రా తన మీదకు ఎక్కడ వస్తుందో అని ముందే ఉలిక్కిపడి, తొందరపడి నోరు జారుతున్నాడు. బుల్డోజర్లు తన మీదకు వచ్చేలా చేసుకుంటున్నాడు.

**ఇదే హైడ్రా విషయంలో బిజేపి ఎంపిలు ఎక్కడా కలుగజేసుకోవడం లేదు. తప్పని అనడం లేదు.**

పేదల జోలికి మాత్రం వెళ్లొద్దని చెబుతున్నారు. చెరువుల పరిరక్షణ కోసం జరుగుతన్న చర్యలను సమర్ధిస్తున్నారు. తమ సహాకారాన్ని పరోక్షంగా అందిస్తూనే వున్నారు. ఇక్కడ గమనించాల్సిన విషయమేమింటే తెలంగాణ వచ్చిన తర్వాత చెరువులు, భూములను ఆక్రమించిన వాళ్లు అటు కాంగ్రెస్‌లోగాని, ఇటు బిజేపిలో గాని పెద్దగా లేరు. ఎందుకంటే పదేళ్లపాటు వాళ్లు అదికారంలో లేరు. కాంగ్రెస్ నాయకులు కూడా ఇటీవలే అదికారంలోకి వచ్చారు. బిఆర్ఎస్ నుంచి బిజేపికి వెళ్లిన వాళ్లో, కాంగ్రెస్‌కు వెళ్లిన వాళ్లపైనే ఆరోపణలున్నాయి. అందువల్ల అటు బిజేపి నాయకులుగాని, ఇటు కాంగ్రెస్ నాయకులుగాని పెద్దగా కలవరపడాల్సిన అవసరం ఏర్పడం లేదు. కాని పదేళ్లపాటు అధికారంలో వున్న వాళ్లు, ఆ పార్టీని వదిలిన వాళ్లు ఆక్రమించుకున్న భూములే ఎక్కువగా కనిపిస్తున్నాయి. అదే ఇప్పుడు ఈటెల రాజేందర్‌కు ఇబ్బందిగా మారింది. ఎక్కడ తన భూములు కోల్పోవాల్సివస్తుందో అన్న దిగులు మొదలైంది. ఒక రకంగాచెప్పాంటే ఇంతకాలం బిజేపిలో అసలైన నాయకులను ఇబ్బంది పెట్టేలా వ్యవహరించిన ఈటెల రాజేందర్ పరిస్ధితి ఏమిటన్న దానిపై పెద్ద చర్చే జరుగుతోంది. ఈటెల భూములు ఎన్ని ఎకరాలు కోల్పోతారో చూద్దామన్న ఆసక్తితోనే బిజేపిలో అనేక మంది నాయకులు కూడా వున్నారు. ఈ దెబ్బతో ఈటెల రాజకీయం కూడా ఎన్ని ఒడిదొడుకులు ఎదుర్కొవాల్సివస్తుందో వేచి చూడాలి.

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

నిష్పక్షపాతమైన వార్తల నిజముంటుంది

20 YEARS ANNIVERSARY

వసంతాల అక్షరోద్యమం

# నేటిధాత్రి®

TELUGU DAILY

మంగళవారం 27-08-2024 పేజీలు : 8 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 20 సంచిక : 125 రూ॥ 6.00


## హైడ్రా కూల్చివేతలు సమర్థనీయమే



హైదరాబాద్,నేటిధాత్రి:
తెలంగాణ ప్రభుత్వం తీసుకొచ్చిన హైడ్రాను స్వాగతిస్తున్నట్లు సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ చెప్పారు. హైదరాబాద్‌లో మీడియాతో నారాయణ మాట్లాడారు. హైదరాబాద్‌లో చెరువులు, నాలాలు కబ్జా చేయడం వల్ల వర్షపు నీరు ఎటు వెళ్లాలో అర్థం కావడం లేదు. అందుకే అరగంటపాటు వర్షం కురిస్తే నగరం ముంపునకు గురయ్యే పరిస్థితి వస్తోంది. హైడ్రా పేరుతో పేద, మధ్యతరగతి ప్రజల ఇళ్లను కూల్చుతున్నారు. వారికి ప్రభుత్వం ప్రత్యామ్నాయం చూపాలన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి పులిమీద స్వారీ చేస్తున్నారు. ఆయన పులి మీద నుంచి దిగొద్దు.. దిగితే మింగేసే ప్రమాదం ఉంది. చెరువుల్లో నిర్మించిన ప్రభుత్వ కార్యాలయాలు ప్రజలకు సేవ చేస్తున్నాయి. ప్రభుత్వ భూములను కార్పొరేట్ శక్తులు కబ్జా చేసి కార్యాలయాలు నడుపుతున్నాయి. ఈ అంశంపై చర్చించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్ష సమావేశం నిర్వహించాలని నారాయణ డిమాండ్ చేశారు. భాజపాయేతర రాష్ట్రాలపై కేంద్ర ప్రభుత్వం సవతి తల్లి ప్రేమ చూపిస్తోందని నారాయణ అన్నారు. దేశంలో ఫెడరల్ స్ఫూర్తిని దెబ్బ తీస్తున్నారని విమర్శించారు. అదానీకి సెబీ దాసోహమైందని ఆరోపించారు. ఈ వ్యవహారంపై జేపీసీ వేయాలని డిమాండ్ చేశారు.

## కవితకు బెయిల్ వస్తుందన్న నమ్మకం

- ఢిల్లీకి వెళ్లిన కేటీఆర్ బృందం
- ఎమ్మెల్యేను వెంటేసుకుని పయనం



హైదరాబాద్,నేటిధాత్రి:
బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, హరీష్ రావుతోపాటు 20మంది ఎమ్మెల్యేలు ఢిల్లీకి వెళ్లారు. లిక్కర్ స్కామ్ లో అరెస్ట్ అయి జైల్లో ఉన్న ఎమ్మెల్సీ కవిత బెయిల్ పిటిషన్ పై మంగళవారం సుప్రీంకోర్టులో విచారణ జరగనుంది. ఖచ్చితంగా బెయిల్ వస్తుందన్న నమ్మకంతో కేటీఆర్ ఉన్నారు. అందుకే జైలు నుంచి వచ్చే కవితకు స్వాగం చెప్పేందుకు అందరితో కలిసి వెళ్తున్నట్లుగా బీఆర్స్ లవర్గాలు చెబుతున్నాయి. కవిత మార్చి పదిహేనో తేదీ నుంచి జైల్లో ఉన్నారు. ఆమె ఆరోగ్య పరిస్థితి కూడా క్రమంగా దిగజారుతోంది. అదే సమయంలో ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో నిందితులకు వరుసగా బెయిళ్లు వస్తున్నాయి. ఢిల్లీ మాజీ డిప్యూటీ సీఎం సిసోడియాకు బెయిల్ కూడా ఇచ్చింది. కవిత తరఫున ప్రముఖ లాయర్ ముకుల్ రోహత్గీ వాదనలు వినిపిస్తున్నారు. దీంతో ఈసారి కవితకు బెయిల్ తప్పకుండా వస్తుందని బీఆర్ఎస్ నమ్మకం పెట్టుకుంది. కవితకు వచ్చే వారంలో బెయిల్ వస్తుందని గత నెలాఖరులో కేటీఆర్ భావం వ్యక్తం చేశారు. అయితే బెయిల్ రాలేదు. వాయిదా పడింది. ఇప్పుడు విచారణ జరుగుతూండటం.. సీబీఐ, ఈడీ కూడా.. బెయిల్ విషయంలో పెద్దగా అభ్యంతరాలు వ్యక్తం చేసే అవకాశం లేదని భావిస్తున్నారు. ఇప్పటికే సుదీర్ఘ కాలంగా కవిత జైల్లో ఉన్నారు. సీబీఐ చార్జిషీట్లు కూడా నమోదు చేసింది. దర్యాప్తు కూడా పూర్తయిందని తెలిపింది. ఈ క్రమంలో బెయిల్ అవకాశాలు మెరుగుపడినట్లుగా బీఆర్ఎస్ న్యాయవిభాగం నిపుణులు అంచనా వేస్తున్నారు. మరో వైపు రాజకీయ పరమైన కారణాలు కూడా కవితకు బెయిల్ దక్కడానికి కారణం కాబోతున్నాయని కొంత కాలంగా ప్రచారం గుప్పుమంటోంది. కానీ అలాంటి ప్రచారం కోర్టుల్ని అవమానించడమేనని జేపీ నేత బండి సంజయ్ ఘాటుగా తిప్పికొడుతున్నారు. కవితకు బెయిల్ వస్తే.. తర్వాత తెలంగాణలో రాజకీయ పరిణామాలు కూడా వేగంగా మారే అవకాశం ఉంది. కేసీఆర్ చాలా కాలంగా బయట కనిపించడం లేదు. ఆయన పూర్తి గా ఫామ్ హౌస్ కే పరిమితయ్యారు. ఇటీవలి కాలంలో పార్టీ నేతల్ని కూడా కలవడం లేదు. కవిత జైల్లో మగ్గిపోతూండటం వల్లనే ఆయన మానసిక వేదనకు గురవతున్నారని.. కకవిత విడుదలైన తర్వాత కేసీఆర్ రాజకీయంగా కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉందన్న అభిప్రాయాన్ని బీఆర్ఎస్ నేతలు వ్యక్తం చేస్తున్నారు. కవితకు మంగళవారం బెయిల్ లభిస్తే ... తీహార్ జైలు నుంచి ఆమెకు పార్టీ నేతలు, ఎమ్మెల్యేలు ఘన స్వాగతం పలికే అవకాశం ఉంది. తర్వాత కవిత రాజకీయ భవిష్యత్ పై ఆమె నిర్ణయం ప్రకటించే అవకాశం ఉందని భావిస్తున్నారు.

## రాష్ట్రంలో డెంగీ మరణాలపై నిర్లక్ష్యం

### ఆరోగ్య ఎమర్జెన్సీ ప్రకటించాలని కేటీఆర్ డిమాండ్




హైదరాబాద్,నేటిధాత్రి:
రాష్ట్రంలో డెంగీ మరణాలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో డెంగీ మరణాలు లేవని ప్రభుత్వం చెబుతుంది. కానీ వార్తా పత్రికల్లో మాత్రం ఒక్కరోజులో ఐదు మంది డెంగీతో చనిపోయినట్లు వార్తలు వచ్చాయి. డెంగీతో మరో ముగ్గురు చనిపోయినట్లు ఇవాళ కూడా వార్తా పత్రికల్లో వార్తలు వచ్చాయి. ఈ డేటాను ఎవరు దాచిపెడుతున్నారు..? ఎందుకు దాచిపెడుతున్నారని కేటీఆర్ ప్రశ్నించారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో సరిపడా మందులు లేవు.. చాలా హాస్పిటల్స్‌లో ఒక్కో బెడ్‌పై ముగ్గురు, నలుగురు ఉండి ట్రీట్‌మెంట్ తీసుకుంటున్నారని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఈ పరిస్థితిని సీరియస్‌గా పరిగణించి, రాష్ట్రంలో హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించాలని సీఎస్ శాంతికుమారికి కేటీఆర్ విజ్ఞప్తి చేశారు.

# నిరుద్యోగులను రెచ్చగొడితే తాట తీస్తా




- విద్యార్థుల వల్లనే తెలంగాణ పోరాటం
- నిరుద్యోగులకు అండగా ప్రభుత్వం
- త్వరలోనే యూనివర్సిటీల్లో విసిల నియామకం
- తెలంగాణ అభివృద్దే మా లక్ష్యం అన్న సీఎం
- సివిల్స్ అభ్యర్థులకు లక్ష సాయం కింద చెక్కుల పంపిణీ
- సచివాయంలో జరిగిన కార్యక్రమంలో సీఎం రేవంత్ వెల్లడి





హైదరాబాద్,నేటిధాత్రి:
నిరుద్యోగ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. తెలంగాణ ఏర్పడ్డదే నిరుద్యోగుల సమస్యపై అని అన్నారు. విద్యార్థుల ఉద్యమం వల్లే రాష్ట్ర సాధన సాధ్యమైందని, నిరుద్యోగ సమస్యను శాశ్వతంగా పరిష్కరించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. 90 రోజుల్లో 30 వేల మందికి ఉద్యోగ నియామక పత్రాలు అందజేశా మని, మరో 35 వేల ఉద్యోగాలు త్వరలో భర్తీ చేయబోతున్నామని ఆయన ప్రకటించారు. సరైన సమయం లో నోటిఫికేషన్ ఇచ్చేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు. గ్రూప్-1, 2, 3 కావచ్చు..ఇతర ఉద్యోగాలు కావచ్చు.. ఖాళీలను బర్తీ చేసేందుకు కట్టుబడి ఉన్నామని ప్రకటించారు. ఇక విద్యార్థులు, కంపెనీల మధ్య గ్యాప్ వస్తోందని పేర్కొన్నారు. ఇప్పుడు తాము నియామకాలు చేపడితే వాయిదా వేయాలని అంటున్నారని విపక్ష బీఆర్ఎస్‌పై మండిపడ్డారు. వాళ్ల ఉద్యోగాలు పోయాకే నిరుద్యో గులు గుర్తుకొచ్చారని ఎద్దేవా చేశారు. విద్యార్థులను రెచ్చగొట్టి రాజకీయ లబ్ది పొందాలని చూశారని మండిపడ్డారు. 90 రోజుల్లో 30 వేల మందికి నియామక పత్రాలు అందించామని ప్రస్తావించారు. దుక్కల్లాగా ఉన్న బావ, బామర్దులు నిరుద్యోగ యువత కోసం అమరణ నిరాహారదీక్ష చేయాలని రేవంత్ విమర్శిం చారు. మా ప్రభుత్వం కష్టపడి చదువుతున్న విద్యార్థుల కోసం పని చేస్తోంది. పదేళ్లలో అధికారం కోసం పని చేసి ఇవాళ వాళ్లు రాజకీయ నిరుద్యోగులుగా మిగిలిపోయారు. మా కోసం మేము పని చేయము. మా కర్తవ్యం తెలంగాణ సమాజం కోసం కష్టపడి చేయడం అని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. సెక్రెటరీయేట్‌లో రాజీవ్ గాంధీ సివిల్స్ అభయ హస్తం చెక్కుల పంపిణీ కార్యక్రమంలో రేవంత్ రెడ్డి ఈ వ్యాఖ్యలు చేశారు. సివిల్స్‌కు ప్రిపేర్ అవుతున్న అభ్యర్థులకు ఈ సాయాన్ని అందజేశారు. మెయిన్స్‌కు అర్హత సాధించిన 135 మందికి రూ.1 లక్ష చొప్పున చెక్కులను పంపిణీ చేశారు. సింగరేణి సంస్థ సాయంతో ఈపథకం కింద సాయం అందించారు. గత ప్రభుత్వ ప్రాధాన్యతలు ఏంటో పదేళ్లు కళ్లారా చూశామని రేవంత్ రెడ్డి ఎద్దేవా చేశారు. రాష్ట్రం నుంచి ఎక్కువ మంది సివిల్ సర్వెంట్లు కావాలని ఆశిస్తున్నట్టు ఆయన చెప్పారు. సివిల్స్ ఉత్తీర్ణులై రాష్ట్ర ప్రతిష్టను పెంచాలని, మెయిన్స్‌లో ఉత్తీర్ణులైతే మళ్లీ ఆర్థికసాయం చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆయన వివరించారు. ఇక 2028 ఒలింపిక్స్‌లో తెలంగాణ అథ్లెట్లకు పతకాలు వచ్చేలా కృషి చేస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి పునరుద్ఘాటించారు. సచివాలయంలోకి ఎవరూ రాకుండా గతంలో పోలీసు పహారా ఉండేదని, గత ప్రభుత్వం నిరుద్యోగుల గురించి ఆలోచన చేయలేదని విమర్శించారు. నైపుణ్యాలు లేకపోవడంతోనే నిరుద్యోగ సమస్య పట్టిపీడిస్తోందని అన్నారు. యంగ్ ఇండియా వర్సిటీ ద్వారా 2 వేల మందికి శిక్షణ ఇస్తామని, యంగ్ ఇండియా వర్సిటీలో ఏటా 20వేల మందికి శిక్షణ ఇస్తామని వెల్లడించారు. వచ్చే విద్యాసంవత్సరంలో యంగ్ ఇండియా స్పోర్ట్స్ వర్సిటీ ఏర్పాటు చేస్తామని, ప్రతి నియోజకవర్గంలో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ సిద్ధమవుతాయని అన్నారు. అయితే గత ప్రభుత్వం వర్సిటీలను నిర్వీర్యం చేసిందని మండిపడ్డారు. త్వరలో అన్ని వర్సిటీలకు నూతన వీసీలను నియమిస్తామని సీఎం రేవంత్ తెలిపారు. వర్సిటీల్లోని అన్ని ఖాళీ పోస్టులను త్వరలో భర్తీ చేస్తామని, కొందరు ఉద్దేశపూర్వకంగానే నిరుద్యోగులను రెచ్చగొడుతున్నారని, రాజకీయ లబ్ది కోసమే నిరుద్యోగులను వాడుకుంటున్నారని అన్నారు. ఉద్యోగ అర్హత పరీక్షలను వాయిదా వేస్తే నిరుద్యోగులకే నష్టమని, నిరుద్యోగులు చెప్పింది వినడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని, తమ ప్రాధాన్యత రైతులు, విద్యార్థులేనని రేవంత్ పేర్కొన్నారు. నిరుద్యోగ సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని రేవంత్‌రెడ్డి అన్నారు. ‘చదువుకు తగిన నైపుణ్యాలు లేకపోవడంతో చాలా మంది ఉపాధి అవకాశాలు కోల్పోతున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 100 నియోజకవర్గాల్లో 25 నుంచి 30 ఎకరాల్లో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూళ్లు ఏర్పాటు చేస్తాం. అని రేవంత్‌రెడ్డి అన్నారు. రాజీవ్ గాంధీ సివిల్స్ అభయహస్తం పథకానికి ప్రభుత్వరంగ సంస్థ సింగరేణి కాలరీస్ నిధులు సమకూరుస్తోంది. ఈ కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, ఎంపి రఘురామిరెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, సింగరేణి సీఎండీ బలరాం తదితరులు పాల్గొన్నారు.

# హైడ్రా భేష్



- బీఆర్ఎస్ విమర్శలపై మండిపడ్డ కోదండరెడ్డి
- రాష్ట్రవ్యాప్తంగా ఆక్రమణలు కూల్చేయాలన్న నేతలు

హైదరాబాద్,నేటిధాత్రి:
హైడ్రాకు రోజురోజుకూ మద్దతు పెరుగుతోంది. అటు పొలిటికల్‌గా.. ఇటు సామాన్యుల నుంచి మద్దతు పెద్ద ఎత్తున వస్తోంది. ముఖ్యంగా ఎన్ కన్వెన్షన్ కూల్చివేత హైడ్రాకు కావల్సినంత మద్దతును కూడగట్టింది. అన్ని వర్గాల ప్రజలు దీనిపై హర్షం వ్యక్తం చేస్తున్నారు. హైడ్రాపై సొంత పార్టీలో ఇబ్బందులు వస్తాయని తొలుత సీఎం రేవంత్ రెడ్డి భావించారు. కానీ ఎమ్మెల్యేలంతా రేవంత్ నిర్ణయానికి మద్దతు పలుకుతున్నారు. తెలంగాణ సర్కార్ హైడ్రాను ఏర్పాటు చేసి చెరువులు, కుంటలు, నాలాలు రక్షిస్తోందని కిసాన్ సెల్ జాతీయ ఉపాధ్యక్షుడు కోదండరెడ్డి అన్నారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ... దూరదృష్టితో హైడ్రాను ఏర్పాటు చేసిందన్నారు. రాజకీయాలకు అతీతంగా హైడ్రా పనిచేస్తుందని తెలిపారు. ప్రొటెక్షన్ ఆఫ్ లేక్స్ కమిటీ కూడా గతంలో వేసిందే అని చెప్పుకొచ్చారు. రాష్ట్ర విభజన కాకముంటే కాంగ్రెస్ సర్కార్ 2030 వరకు హెచ్ఎమ్‌డీఏ ద్వారా మాస్టర్ ప్లాన్ రూపొందించిందన్నారు. తాగునీటి అవసరాల కోసం కూడా మాస్టర్ ప్లాన్‌లో లేక్స్ ప్రొటెక్షన్ చేయాలని నిర్ణయం తీసుకుందన్నారు. 2014 నుంచి అధికారంలో ఉన్న బీఆర్ఎస్ అక్రమ నిర్మాణాలకుమద్దతు చేసిందని ఆరోపించారు. హైడ్రా ఏర్పాటు చేసి ప్రజల మన్ననలు పొందుతున్న సీఎం రేవంత్‌పై ఎంఐఎం, బీఆర్ఎస్ నేతలు అడ్డగోలుగా విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. సామాన్య ప్రజలు పూర్తిగా మద్దతు ఇస్తున్నారన్నారు. ప్రజలు కూడా ర్యాలీ చేస్తున్నారన్నారు. హుస్సేన్ సాగర్ కాపాడుకోవాలని విజయభాస్కర్ రెడ్డి కాలంలో బుద్ధపూర్ణిమ ప్రాజెక్టు, నెక్లస్ రోడ్ ఏర్పాటైందన్నారు. తొమ్మిదన్నరేళ్ల కాలంలో చెరువులను ఎందుకు కాపాడలేదని హరీష్ రావును కోందండరెడ్డి ప్రశ్నించారు. కేవలం ప్రభుత్వంపై విమర్శలు చేయడమే బిఆర్ఎస్ లక్ష్యంగా ఉందన్నారు. ప్రకృతిని కాపాడడానికి చెరువులు కాపాడాలన్నారు. హైదరాబాద్‌కు తాగునీటి అవసరాల కోసం కృష్ణ, గోదావరి నీటిని తీసుకొచ్చిందన్నారు. కాంగ్రెస్ సర్కారే రానున్న 30 ఏళ్ల వరకు తాగునీటి కోసం మాస్టర్ ప్లాన్ రూపొందించారని తెలిపారు. ధర్మం కోసం భగవత్ గీతను కూడా స్ఫూర్తిగా తీసుకున్నా అని సీఎం రేవంత్ నిన్న చెప్పారన్నారు. హెచ్ఎండీలో అధికారులు అవినీతికి పాల్పడుతున్నారని కోదండరెడ్డి వ్యాఖ్యలు చేశారు. ఇకపోతే హైడ్రా లాంటి వ్యవస్థను రాష్ట్రమంతటా విస్తారించాలని రేవంత్‌కి ఎమ్మెల్యేలు విజ్ఞప్తి చేస్తున్నారు. హైడ్రాపై అభినందనలు తెలుపుతూ రేవంత్‌కి ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, విప్ అడ్లూరి లక్ష్మణ్‌లు లేఖ రాశారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో హైడ్రా తరహా వ్యవస్థ కోసం సీఎం రేవంత్‌కి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ లేఖ రాశారు. వేములవాడ నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే రమేష్ బాబు ఎఫ్‌టీఎల్ పరిధిలో గెస్ట్ హౌజ్ కట్టాడని ఆది శ్రీనివాస్ లేఖలో పేర్కొన్నారు. హైడ్రాను తమ నియోజకవర్గంలో కూడా విస్తరించాలని సీఎం రేవంత్ రెడ్డికి షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ రిక్వెస్ట్ చేశారు. నకిరేకల్ నియోజకవర్గంలో కూడా ఆక్రమణకు గురైన భూములను కాపాడాలని వేముల వీరేశం లేఖ రాశారు. ఆలేరు నియోజకవర్గంలో ఆక్రమణకు గురైన భూములు, అక్రమ కట్టడాలను గుర్తించి చర్యలు తీసుకోవాలని సీఎంకి ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య లేఖ రాశారు. తమ నియోజకవర్గంలో హైడ్రా లాంటి వ్యవస్థను తీసుకు రావాలని మానుకొండూర్ కవ్వంపల్లి సత్యనారాయణ, ఎమ్మెల్యే కాలే యాదయ్య, తదితరులు రేవంత్‌కి లేఖ రాశారు. కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి జ్ఞాన సుందర్ గాంధీ భవన్‌లో మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి హైట్ కొలవగలరేమో కానీ ఆయన ఆత్మవిశ్వాసాన్ని కొలవలేరని కొనియాడారు. పేదవాడిని కొట్టడం తప్ప, పెద్ద వాళ్ళకి వ్యతిరేకంగా ఏ ప్రభుత్వం పోలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ఎవరికీ భయపడకుండా ముందుకి పోతోందన్నారు. హైడ్రాకి ప్రజల మద్దతు ఉందన్నారు. తెలంగాణ అంతటా హైడ్రా లాంటి వ్యవస్థను విస్తరించాలని కోరారు. రేవంత్ ఆలోచనకి ప్రతిపక్షాల మైండ్ బ్లాంక్ అవుతోందన్నారు. గత ప్రభుత్వంలో అధికారులు బీఆర్ఎస్ నాయకులు చెప్పినట్టు విన్నారని.. అందుకే ఫేక్ పట్టాలు పొందగలిగారని జ్ఞాన సుందర్ పేర్కొన్నారు. అయితే నగరంలో హైడ్రా మాత్రం నాన్ స్టాప్‌గా కూల్చివేతలు నిర్వహిస్తోంది. శేర్లింగంపల్లి మండలం రాయదుర్గంలో ప్రభుత్వ భూముల్లో వెలిసిన అక్రమ నిర్మాణాలను కూల్చివేస్తోంది. రాయదుర్గం సర్వేనెంబర్ 72లో ప్రభుత్వ స్థలాల్లో అక్రమ నిర్మాణాలు వెలిశాయి. ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా జీహెచ్ఎంసీ టౌన్ ప్లానింగ్ అధికారులు కూల్చివేతలు చేపట్టారు. భారీగా పోలీసుల మోహరించారు. కూల్చివేతలను స్థానికులు అడ్డుకుంటున్నారు.



### బీసీల రిజర్వేషన్లు అమలుచేయకపోతే
## భూకంపం పుట్టిస్తాం

తెలంగాణ మంత్రులపై తీన్మార్ మల్లన్న సంచలన వ్యాఖ్యలు

హైదరాబాద్,నేటిధాత్రి:
తెలంగాణ మంత్రులపై కాంగ్రెస్ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న సంచలన వ్యాఖ్యలు చేశారు. బీసీ ఇంటెలెక్చ్యువల్ ఫోరమ్ ఉమ్మడి వరంగల్ జిల్లా సమావేశంలో మల్లన్న మాట్లాడుతూ.. బీసీల పట్ల కాంగ్రెస్ మంత్రులు వివక్ష చూపుతున్నారని విమర్శించారు. రెడ్డి మంత్రులు ఎవరు కూడా గెలవకుండా చేసుడు బీసీల లక్ష్యం కావాలన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ సాధించాడానికి కృషి చేస్తానని తెలిపారు. బీసీల రిజర్వేషన్లు అమలుచేయకపోత్తే భూకంపం పుట్టిస్తానన్నారు. కుక్కలు, పందులు ఎన్ని ఉన్నాయో ప్రభుత్వం వద్ద లెక్క ఉంది కానీ... బీసీలు ఎంత మంది ఉన్నారో లేవంట అంటూ మండిపడ్డారు. తెలంగాణలో బీసీల ప్రభుత్వం ఏర్పడుతుందన్నారు. తన గెలుపులో బీఆర్ఎస్ నేతల కృషి ఉందన్నారు. కుల సంఘాలకు బిచ్చం వేసినట్టు నిధులు కేటాయించుడు పాలకులు మానుకోవాలని హితవుపలికారు. బీసీల ఐక్యతను చూసి పాలకులు ఓర్వలేక పోతున్నారన్నారు. అడుక్కొని తాను టికెట్ తెచ్చుకోలేదు... డిమాండ్ చేసి తెచ్చుకున్నానన్నారు. “బడ్జెట్‌లో కేటాయించిన నిధులు ఎంత... మాపై ఉన్న అప్పులు ఎంతో చెప్పాలని మల్లన్న డిమాండ్ చేశారు.

### చెరువుల ఆక్రమణలను
## వదిలేది లేదు

- తెలంగాణ వ్యాప్తంగా గుర్తించి చర్యలు
- ఆధారాలతో ఎవ్వరైనా ఫిర్యాదు చేయొచ్చు
- హైడ్రా చర్యలను సమర్థించిన మంత్రి పొన్నం



హైదరాబాద్,నేటిధాత్రి:
గ్రేటర్ హైదరాబాద్‌పరిధిలో హైడ్రా చేపట్టిన అక్రమ కట్టడాల కూల్చివేతల పై మంత్రి పొన్నం ప్రభాకర్ స్పందించారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా.. ముందు రాజధాని నగరంలో, తరువాత అన్ని జిల్లాల్లో చెరువులు ఆక్రమణకు గురయ్యాయో వివరాలు సేకరించి వాటిని పునరుద్ధరించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని స్పష్టం చేశారు. భౌగోళిక పరిస్థితుల్లో వాతావరణ కాలుష్యం నుండి వాతావరణాన్ని పరిరక్షించుకోవడానికి, పర్యావరణాన్ని కాపాడుకోవడానికి గతంలో ఉన్న చెరువులకు ప్రభుత్వ లెక్కలకు రికార్డులకు అనుగుణంగా కార్యక్రమాలు జరుగుతున్నాయని తెలిపారు. తెలంగాణ వ్యాప్తంగా చెరువుల పరిరక్షించుకోవాలని స్వచ్ఛంద సంస్థలకు, గతంలో ఇక్కడ చెరువు ఉండే అని తెలిసిన వారు స్థానికులు ఎవరైనా పోలీసు, రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు. ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చే పని.. చెరువుల పరిరక్షణ స్థానికులదేనని అన్నారు. ప్రభుత్వానికి ఎవరి మీద రాజకీయ కక్ష సాధింపు లేదని తేల్చి చెప్పారు. హైడ్రాకు ప్రజల నుండి మంచి స్పందన వస్తుంది.. ప్రభుత్వం చేస్తున్న పనిని రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు హర్షిస్తున్నారన్నారు. ఎవరికైనా అన్యాయం జరిగింది అంటే న్యాయ స్థానాలు ఉన్నాయని అన్నారు. చెరువుల పరిరక్షకులు అందరూ ఎక్కడెక్కడ అక్రమణకు గురయ్యాయో వాటి ఆధారాలు సంబంధిత అధికారులకు ఇవ్వాలన సూచించారు. 33 జిల్లాల్లో ఎక్కడైనా గ్రామాలు, మండలాలు,పట్టణాలు, మున్సిపాలిటీ చెరువులు ప్రభుత్వ స్థలాల్లో అక్రమ కట్టడాల్లో మీకు ఉన్న అవగాహన, ఆలోచనను ప్రభుత్వం దృష్టికి తీసుకురండని పిలుపునిచ్చారు. ప్రజలంతా ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలని మంత్రి పొన్నం ప్రభాకర్ కోరారు.

నేటిధాత్రి

# జిల్లాల అనుబంధం

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం పంపిన ఎమ్మెల్యే

**వనపర్తి, నేటిధాత్రి:**
గోపాల్ పేట్ మండల కేంద్రని కి చెందిన ఎంగరిగాళ్ళ గోకరం అనారోగ్యంతో బాధపడుతూ. ఈ విషయాన్ని గోపాల్ పేట్ మండల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి సత్యశీలా రెడ్డి ఎమ్మెల్యే మెగా రెడ్డి కి సమాచారం ఇచ్చారు. స్పందించిన ఎమ్మెల్యే బాధితుడి కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సాయం మృతుని సతీమణి మశమ్మ కు అందజేశారు. ఈ



కార్యక్రమంలో శివన్న,కేతపల్లి వెంకటయ్య,మాజీ వైస్ ఎంపీపీ చంద్రశేఖర్,మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ ప్రవీణ్ కుమార్,తెలుగు బాలయ్య ,కొంకాలి వెంకటేష్, బైండ్ల భాస్కర్, కొంకలి రవి, శ్రీశైలం, కుటుంబ సభ్యులుకాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## శ్రీ కృష్ణ వేషధారణలో చిన్నారులు

**(నెటిధాత్రీ) కథలాపూర్** ఈరోజు కథలాపూర్ మండలంలోని రామ్ నగర్ కాలనీలో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు చిన్నారులతో కలిపి జరిపారు ఈ సందర్భంగా కలని వాసులు మాట్లాడుతూ శ్రీకృష్ణ జన్మాష్టమి యొక్క ప్రాముఖ్యతను తెలియజేశారు. హిందూ పంచాంగం ప్రకారం, ప్రతి ఏడాది శ్రావణ మాసంలో క్రిష్ణ పక్షంలో వచ్చే అష్టమి తిథి నాడు శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలను జరుపుకుంటారు. ఈ పవిత్రమైన రోజున ప్రపంచ వ్యాప్తంగా జన్మాష్టమి లేదా గోకులాష్టమి వేడుకలను ఎంతో ఉత్సాహంగా జరుపుకుంటారు. వేణు మాధవుడు లోకానికి గురువు. గీతను బోధించి లోకంలో ఉండే ప్రతి ఒక్కరికీ దారి చూపాడు. చిన్నతనంలో కన్నయ్య అల్లరి పిల్లాడుగా.. తన చిలిపి చేష్టలతో జీవిత పరమార్థాన్ని వివరించాడు. వెన్న దొంగగా మారి గోపికలతో పాటు అందరి మనసులను దోచుకున్నాడు. అంతేకాదు గోప బాలకుడిగా, సోదరునిగా, అసురసంహారిగా, ధర్మ సంరక్షకుడిగా ఎన్నో పాత్రలు పోషించాడు. కన్నయ్య ఎన్ని పాత్రలు పోషించినా అంతా లోక కళ్యాణం కోసమే. అందుకే కన్నయ్యను అందరు బాగా ఇష్టపడతారు. అందుకే కృష్ణాష్టమి వస్తోందంటే చాలు.. దేశవ్యాప్తంగా సందడి నెలకొంటుంది. ఈ పవిత్రమైన రోజున చిన్నారులను కన్నయ్య రూపంలో అలంకరించి పూజిస్తారు. ఈ వ్రతాన్ని ఆచరించిన వారికి కోరిన కోరికలన్నీ నెరవేరుతాయని నమ్ముతారు. ఈ నేపథ్యంలో ఈ ఏడాది కృష్ణాష్టమి ఆగస్టు 26వ తేదీ సోమవారం నాడు వచ్చింది. ఈ సందర్భంగా కృష్ణుడి గురించి.. కృష్ణాష్టమి విశిష్టత గురించి ఇప్పుడు తెలుసుకుందాం%శా కన్నయ్య జన్మ రహస్యం.. భాగవతం ప్రకారం.. పరమ రాక్షసుడైన కంసుడి చెల్లెలు దేవకి. తనకి ఆమె అంటే ఎంతో ప్రేమ. తనకు వసుదేవుడితో వివాహం జరిపించి అత్తారింటికి పంపే సమయంలో ఆకాశవాణి తన చెల్లెలి కడుపులో ఎనిమిదో సంతానంగా పుట్టే కుమారుడు కంసుడిని అంతమొందిస్తాడని చెబుతుంది. దీంతో ఆగ్రహానికి గురైన కంసుడు తన చెల్లెలు దేవకి, బావ వసుదేవులను కర్మాగారంలో బంధిస్తాడు. వారికి పుట్టిన బిడ్డలను పురిట్లోనే చంపేస్తుంటాడు. విష్ణుమూర్తి ప్రత్యక్షమై..





అదే సమయంలో ఆ చిన్నారి శ్రీ విష్ణుమూర్తిగా ప్రత్యక్షమై ఏం చేయాలో వివరిస్తాడు. వెంటనే వసుదేవుని సంకెళ్లు తెగిపోతాయి. కారాగారం తలుపులు తెరచుకుంటాయి. సైనికులు సొమ్మసిల్లి పడిపోతారు. ఆ బాల కృష్ణుడిని వసుదేవుడు బుట్టలో నిద్రపుచ్చి రేపల్లెకు బయలుదేరుతాడు. అప్పుడు దారిలో కుండపోతగా వర్షం కురుస్తుంది. కన్నయ్యపై వర్షపు చినుకులు పడకుండా ఆదిశేషుడు పడగలా మారి గొడుగు పడతాడు. ఆ తర్వాత వసుదేవుడు యమునా నది దాటుకుంటూ వెళ్లి రేపల్లె చేరుకుంటాడు. అక్కడ యాదవ రాజైన నందుని భార్య యశోద ఆడపిల్లకు జన్మనిస్తుంది. అది గమనించిన వసుదేవుడు కన్నయ్యను యశోద పక్కన పడుకోబెట్టి.. ఆడపిల్లను తన చేతుల్లోకి తీసుకుని అక్కడి నుంచి తిరిగి కారాగారానికి తీసుకెళ్తాడు. అప్పుడు తన సంకెళ్లు వాటికవే పడతాయి. భటులు మేల్కొంటారు. పసిబిడ్డ ఏడుపులు విని కంసుని సమాచారం చేరవేస్తారు. గోకులాష్టమి.. ఆకాశవాణి చెప్పిన ప్రకారం మగ బిడ్డ పుట్టాలి. ఆడపిల్ల పుట్టిందని.. తన వల్ల కంసుడికి ఎలాంటి ప్రమాదం ఉండదని దేవకి ఎంత బతిమాలినా కంసుడు పట్టించుకోకుండా చంపడానికి ప్రయత్నిస్తాడు. అప్పుడే ఆ పాప యోగ మాయగా మారి.. కంసుడికి దొరక్కుండా పైకి ఎగసి "నిన్ను చంపేవాడు పుట్టాడు.. రేపల్లెలో పెరుగుతున్నాడు" అని చెప్పి మాయమవుతుంది. మరోవైపు రేపల్లెలో నందుడి ఇంట మగ బిడ్డ జన్మించడంతో రేపల్లెలో పెద్ద ఉత్సవం జరిపిస్తారు. అదే గోకులాష్టమిగా ప్రసిద్ధికెక్కింది. ఈ కార్యక్రమంలో కాలని వాసులు పాల్గొన్నారు

## చెరువుల ఆక్రమణ పై సమాచారం ఇవ్వండి

♦ప్రకృతి పరిరక్షణకు ముందుకు రండి

**వీణవంక, (కరీంనగర్ జిల్లా). నేటిధాత్రి:**
వీణవంక మండల కేంద్రంలోని 26 గ్రామాలలో చెరువుల ఆక్రమణ పై సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వాలని ఎండీ సాహెబ్ హుస్సేన్ పిలుపునిచ్చారు. ప్రకృతి పర్యావరణాన్ని కాపాడాలని చెరువుల ఆక్రమణ పై అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు. సమాజంలో మన బాధ్యతగా ముందుగా చెరువు కుంటల విస్తీర్ణం తెలుసుకోండి. చెరువులు కుంటలు ఆక్రమణకు గురి అయితే దానికి సంబంధించిన అధికారులకు సమాచారం తెలియజేయాలి అన్నారు .వాటి వెనుక ఎంత పెద్ద వాళ్ళు ఉన్నా ఏ పార్టీ వారైనా సమాచారాన్ని తెలియజేస్తే సంబంధిత అధికారులు చర్యలు తీసుకుంటారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చెరువుల పరిరక్షణకు జరుగుతున్న కార్యక్రమంలో ప్రజలు స్వచ్ఛందంగా భాగస్వాములు కావాలని సూచించారు. ప్రభుత్వం ఎవరి మీద కక్షపూరితంగా ఉద్దేశపూర్వకంగా వ్యవహరించదని అన్నారు. ఇది వ్యక్తుల మీద పార్టీల మీద జరుగుతున్న పోరాటం ఎంత మాత్రం కాదన్నారు .రాష్ట్ర ప్రభుత్వం పరివర్తన తేవాలని చేస్తున్న చర్య అని ప్రజాపాలనలో తీసుకున్న సుపరిపాలన దిశగా అడుగులు వేస్తున్నామన్నారు.చెరువులను కాపాడండి భావితరాలకు బంగారు బాటలు వేయండి మీ గ్రామాల్లోని చెరువుల్లో నీరు నిలువ ఉంటేనే అందరికి సౌలభ్య%శీ%గ ఉంటుందన్నారు. చెరువుల పరిరక్షణకు స్వచ్ఛంద సంస్థలు ముందుకు



రావాలన్నారు. ఈ రోజు సమాజంలో మన బాధ్యతగా మనం భవిష్యత్ తరాలకు ఇచ్చే వరం రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రవాణా శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్ ఇచ్చిన పిలుపులో వీణవంక మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు అప్రమత్తమై చెరువుల కబ్జాపై రెవెన్యూ అధికారులకు సమాచార ఇవ్వాలని కరీంనగర్ జిల్లాకు కూడా టెట్రాను ఆహ్వానిస్తున్నట్లు వారు అన్నారు.

## కాలిపోయిన కిరాణం షాప్ యజమానికి ఆర్థిక సహాయం చేస్తున్న వర్తకులు

**వనపర్తి నేటిధాత్రి:**
వనపర్తి పట్టణంలో మజీద్ రోడ్ లో రామాంజనేయ కిరాణం షార్ట్ సర్క్యూట్ తో కిరాణం షాప్ షాప్ లో ఉన్న నిత్యవసర వస్తువులు ఫర్నిచర్ పూర్తిగా కాలీ బూడిదయ్యాయి .బాధితునికి వర్తక సంఘం తరపున 10 వేల రూపాయల.నగదు అందజేశామని వర్తక సంఘము అధ్యక్షులు పాలాది సుమన్ ఒక ప్రకటనలో తెలిపారు .సీనియర్ కమిటీ సభ్యులు గోనూరు వెంకటయ్య వర్తకులు కొండ కిషోర్ నూకలహరి జనుంపల్లి రమేష్ కొండ ప్రశాంత్ బచ్చు సత్యం బియ్యం షాప్ యజమాని ఎం నరేష్ తదితరులు ఉన్నారు ఈ సందర్భంగా వర్తక సంఘం అధ్యక్షులు పాలాది సుమన్ సెక్రెటరీ కొండ కిషోర్ మాట్లాడుతూ కిరాణం షాప్ యజమాని కృష్ణ



నిరుపేద వ్యక్తిని ప్రభుత్వం ఆర్థిక సహాయం చేసి ఆదుకోవాలని కోరారు

## మహిళ సంఘాలకు శిక్షణతో ఆర్థిక వనరులు

▶▶మహిళా శక్తి ద్వారా ఆర్థికంగా బలోపేతం కావాలి సెర్ప్ సీసీ బాబా

**గణపురం, నేటిధాత్రి:**
గణపురం మండల కేంద్రంలో మహిళా సంఘాలకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న మహిళా శక్తి కార్యక్రమాల ద్వారా మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలని సీసీ బాబా అన్నారు సోమవారం మహిళా శక్తి కార్యక్రమం లో భాగంగా ఆశాజ్యోతి క్లస్టర్ గణపురం లో పాడి పశువుల పెంపకం పెరటికోళ్ల పెంపకం ప్రౌల్ట్రీ మదర్ యూనిట్ క్యాంటిన్ మిల్క్ పార్లల్ మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ ఎంటర్ ప్రైసెస్ ఈవెంట్ మేనేజ్ మెంట్ మీ సేవ ప్లాస్టిక్ రి సైక్లింగ్ యూనిట్ పై ఒక్క రోజు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది అదనపు ఆదాయం పొందాలంటే



అదనపు జీవనోపాదులు ఏర్పాటు చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని అందుకు సంబందించిన శిక్షణ ఆర్థిక వనరులు సంఘం ద్వారా ఏర్పాటు చేస్తామని సీసీ బాబా తెలిపినారు ఈ కార్యక్రమంలో వీవోఏ లు సరిత సంధ్యారాణి సుమలత స్రవంతి శ్రీలత రమ స్వర్ణలత షకీలా పద్మ అరుణ కవిత విజేందర్ రంగనాదా స్వామీ సంఘ సభ్యులు పాల్గొన్నారు

## కేటీకే 6 ఇంక్లైన్ వెంటిలేషన్ సమస్యను పరిష్కరించాలి

▶▶ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి

▶▶మోట పలుకుల రమేష్

**భూపాలపల్లి, నేటిధాత్రి:**
భూపాలపల్లి ఏరియాలోని కేటీకే సిక్స్ ఇంక్లైన్ లో నెలకొన్న వెంటిలేషన్ సమస్యను పరిష్కరించాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి మోటపలుకుల రమేష్ డిమాండ్ చేశారు. సోమవారం కేటీకే 6 ఇంక్లైన్ లో ఫిట్ సెక్రెటరీ పి. శ్రీనివాస్ ఆధ్వర్యంలో 6 వగని సమస్యలను సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో గని మేనేజర్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి మోటపలుకుల రమేష్ ముఖ్యఅతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ.. మేజర్ గా వెంటిలేషన్ సమస్య ఉందని, డ్రిల్ రాడ్స్ బిట్లు హ్యాండ్ గ్లవ్స్ సీఎం పిఎఫ్ చిట్టీలపై మేనేజర్ తో మాట్లాడడం జరిగిందని తెలిపారు. గతంలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సిక్స్ ఇంక్లైన్ సమస్యలపై



అనేకసార్లు మెమోరండాలి ఇవ్వడం జరిగిందని ఆ సమస్యలను పరిష్కరించడంలో యాజమాన్యం నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తున్నారని విమర్శించారు. సిక్స్ సింగ్ లైన్లో వెంటిలేషన్ సమస్య, ఎండ్ లెస్ దగ్గర రేకులు వేయించాలని, సిమ్ ట్రిపులర్ కొత్తవి ఏర్పాటు చేయాలని, అట్లాగే 22 సమస్యలపై గని మేనేజర్ కు మెమోరండం అందజేసి వెంటనే సమస్యలను పరిష్కరించాలని రమేష్ కోరారు. ఈ సందర్భంగా గని మేనేజర్ సానుకూలంగా స్పందించారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ ఫిట్ కమిటీ పాల్గొన్నారు.

## వనపర్తి లో ప్రభుత్వ రేషన్ షాపుల ద్వారా ప్రజలకు బెల్లం పంపిణీ చేయాలి

**వనపర్తి, నేటిధాత్రి:**
వనపర్తి పట్టణంలో ప్రభుత్వ రేషన్ షాపుల ద్వారా ప్రజలకు తక్కువ ధరకు తెల్ల బెల్లం పంపిణీ చేయాలని జిల్లా బిజెపి కిసాన్ మోర్చా నాయకులు ఏర్పుల జ్ఞానేశ్వర్ యాదవ్ బాలయ్య నరేందర్ గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు . వనపర్తి లో కిరణాము వ్యాపారాలు ప్రజలకు ఒక కిలో బెల్లం 100 నుండి 80 కి అమ్ముతున్నారని వారు బయటి ప్రాంతాలలో హెూలీ సెల్ గా తక్కువ ధరకు తెచ్చి ఎక్కువ ధరకు ప్రజలకు అమ్మి సొమ్ము చేసుకుంటున్నారని అధిక ధరలకు అమ్మి ప్రజలకు భారం మోపుతున్నారని వారు ఆందోళన వ్యక్తం చేశారు . కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం తెల్ల బెల్లం అమ్మకాలు నిషేధించలేదని వారు పేర్కొన్నారు . వకిరాణము వ్యాపారులు అధిక ధరలకు తెల్ల బెల్లం అమ్మకాలపై వనపర్తి ఎక్సైజ్అధికారులు చర్యలు తీసుకోవాలని కో రా ర వనపర్తి లో నల్ల బెల్లం పటికి నవ సాగరం ఆమె వ్యాపారులను గుర్తించి వారి గోదాములను తనిఖీ చేయాలని బైండోవర్ అయిన వారిని విచారణ చేస్తే నిషేధించిన పటికి నవ సాగరం అమ్మే వారి వివరాలు తెలుస్తాయని వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు ప్రభుత్వంన్ని డిమాండ్ చేశారు.

## ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ పదవులు సీఎం ఆధీనంలో

**వనపర్తి, నేటిధాత్రి:**
తెలంగాణ రాష్ట్రంలో ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ పదవులు సీఎం ఆధీనంలో ఉంటాయని రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ శ్రీమతి కాల్వ సుజాత పర్సనల్ సెక్రెటరీ చెప్పారు . కార్పొరేషన్ డైరెక్టర్ల పదవుల గురించి వివరణ నేటిధాత్రి విలేకరి వివరణ కోరగా ఆయన పై విధంగా వివరణ ఇచ్చారు

## ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు



**రామడుగు, నేటిధాత్రి:**
కరీంనగర్ జిల్లా రామడుగు మండలం వెలిచాల గ్రామంలోని సరస్వతి ఇంగ్లిష్ మీడియం హైస్కూల్లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను పాఠశాల కరస్పాండెంట్ ఉప్పుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా జరిగాయి. ఈసందర్భంగా బాలకృష్ణుడు, గోపికలు, రాధ, రుక్మిణి, సత్యభామ, యశోద వంటి విద్యార్థుల వేషధారణలు చూపరులను విశేషంగా అలరించాయి. అనంతరం ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని వైభవోపేతంగా నిర్వహించారు. ఈసందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ శ్రీనివాస్ కృష్ణాష్టమి విశిష్టత, కృష్ణుని జన్మ వృత్తాంతం, బాల్యంతో కంస వధ వంటి అంశాలను వివరించారు. అలాగే మోక్షం, యోగం, జ్ఞానం, భక్తి వంటి పవిత్రమైన అంశాలతో మనకు కృష్ణ గీత ద్వారా అందించిన భగవద్గీత ఆదర్శంగా నిలిచిందన్నారు. ఈకార్యక్రమంలో పాఠశాల కో కరస్పాండెంట్ ఉప్పుల సత్యం, ప్రైమరీ స్కూల్ ఇంచార్జి కంకణాల భూమయ్య, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

**భూపాలపల్లి, నేటిధాత్రి:**
తెలంగాణ గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం టిజిఎల్ బి కే ఎస్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ చంద్రగిరి శంకర్ విలేకరుల సమావేశం నిర్వహించారు అనంతరం మాట్లాడుతూ తెలంగాణలో గతంలో 1996 లక్ష 20 వేల మంది కార్మికులు పనిచేస్తే నేడు 2024 లో 30 వేల మంది పనిచేస్తున్నారని దీనికి కారణం సింగరేణి అని వారన్నారు. దిగిపోయిన 80 వేల మంది కార్మికులు పెన్షన్ పెరగలేదు ఇప్పటికైనా ప్రతివేఇస్ బోర్డుకు టెన్షన్ పెరిగేలా చూడాలి. సింగరేణి ప్రైవేట్ పరం చేయడం కోసం పాలకులు పూనుకున్నారని అందులో భాగంగానే సింగరేణి బొగ్గు వేలం ప్రక్రియను మొదలు పెట్టారని ఆయన అన్నారు. సింగరేణిలో గతంలో డిస్మిస్ అయిన కార్మికులందరికీ ఉద్యోగాలు ఇవ్వాలి కానీ 46 మందిని తొలగించి నలుగురికే ఉద్యోగాలు ఇచ్చారని మిగతా వారికి ఎందుకు ఇవ్వడం లేదు అని ప్రశ్నించారు. డిస్మిస్ అయిన కార్మికులందరికీ ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సింగరేణిలో నిధుల




కొరత లేకుండా ఉందని ఆరోగ్యానికి సంబంధించి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ సింగరేణి నిర్మించాలని ఆయన సూచన చేశారు. ప్రైవేట్ హాస్పిటల్స్ కి మెడికల్ ఇవ్వడం వల్ల విచ్చలవిడిగా ప్రైవేటు హాస్పిటల్స్ డబ్బులు వసూలు చేస్తున్నాయని ఆపరేషన్లు చేస్తున్నారని వారన్నారు. బావిలో కి వెళ్లిన కార్మికుడు తిరిగి వస్తాడో లేదో తెలియదు కుటుంబానికి భరోసా ఇచ్చే పరిస్థితి లేదు. సొంత ఇల్లు లేదు ట్రాన్స్ఫర్స్ పేరుతో ఎక్కడికి పంపించిన పోతూ ఉన్నారు కావున వీరికి 250 గజాల స్థలం ఇచ్చి ఇంటి నిర్మాణం చేసి ఇవ్వాలని ఆయన అన్నారు. వారసత్వ ఉద్యోగాలను ప్రకటించాలని ఆయన అన్నారు. ఎలాంటి ఆంక్షలు లేకుండా వారసత్వ ఉద్యోగాలను కొనసాగించాలని ఆయన పిలుపునిచ్చారు ఖాళీగా ఉన్న ఉద్యోగాలను నిరుద్యోగతో ఉన్నటువంటి యువకులకు ఇవ్వాలని ఆయన సూచన చేశారు.గుర్తింపు సంఘాలు గెలిచి 9 నెలలు అవుతున్న ఇప్పటివరకు కార్మికుల సంక్షేమం గురించి మాట్లాడకపోవడం సిగ్గుచేటుగా ఉందని ఆయన అన్నారు.


## గాఢ నిద్ర (మరణం)

**కొల్చారం( మెదక్ )నేటిధాత్రి:**

అతను నిద్రిస్తున్నాడు.
అతను నిద్రిస్తున్నాడు ఎలా అంటే
బ్రతుకుమీద ఆశ లేదు
రేపంటే భయం లేదు
అతను నిద్రిస్తున్నాడు.!!
కాలమే తెలియక
కారు చీకటినే విడువక
అతను నిద్రిస్తున్నాడు.!!
కంటికే శోకం లేక
గుండెకే బాధ లేక
అతను నిద్రిస్తున్నాడు.!!
పరులతో పోట్లాట విడిచి
బంధమనే బాట మరిచి
అతడు నిద్రిస్తున్నాడు.!!
నీది నాది భావన లేక
కులమతాల బెంగ లేక
అతను నిద్రిస్తున్నాడు.!!
ఎవరు లేరని దిగులు లేదు
ఏమి కారని చింత లేదు
అతను నిద్రిస్తున్నాడు.!!
ఆకలంటే అసలే లేదు
దాహమంటే దరే చేరదు
అతను నిద్రిస్తున్నాడు.!!
డబ్బులంటే ఎరుక లేవు
దానికోసం పాట్లు లేవు
అతను నిద్రిస్తున్నాడు.
చివరి స్వాసే చితికి పోయే
ఆత్మ సైతం ఎగిరిపోయే
అయినా అతను నిద్రిస్తున్నాడు
ఎవరు పిలిచినా పలకనంత.
స్వామి (ఎం .ఏ ,బి .ఇ డి

## సింగరేణి సంస్థ బాధితులకు పెన్షన్ ఉద్యోగం ఇప్పించాలి

**కారేపల్లి నేటిధాత్రి:**
ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇల్లందు సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ సంస్థ ఇల్లందు జనరల్ మేజర్ ను కలిసిన ఎన్ఎచ్ఆర్సి అండ్ డబ్ల్యూఈఓ సంస్థ జాతీయ చైర్మన్ ఎండీ మొహినుద్దీన్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి ఆదేర్ల రాధా గోవిందు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ కాకాటి సతీష్ తదితరులు ఇల్లందు జనరల్ మేనేజర్ జాన్ ఆనంద్ ను కలిసి ఇల్లందు ఏరియా హాస్పిటల్లో పనిచేసి రోడ్డు ప్రమాదంలో మరణించిన ఎండి తాజుద్దీన్ లేట్ తండ్రి సర్వర్.లేట్ .ఇల్లందు ఏరియా సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ హాస్పిటల్లో వార్డు బాయ్ ఐడీ నెంబర్:- 502361.ఉద్యోగం చేస్తూన్నాడు ప్రమాద వశాత్తూ రోడ్డు ప్రమాదంలో 1995 లో మరణించగ అతని కుటుంబ సభ్యులు మాకు ఉద్యోగం పెన్షన్ ఇవ్వాలని సింగరేణి సంస్థ యాజమాన్యంను కోరగా వారు పట్టించుకోని కారణంగా గౌరవ ప్రిన్సిపాల్ సివిల్ జడ్జి వరంగల్ న్యాయ స్థానమునంలో 2002లో కేసు వేయడం జరిగింది కేసు ఓపి నెంబర్ 16/2002 అట్టి కేసు దాదాపు 5 సం"రాల తరువాత గౌరవ కోర్టువారు తాజ్జుద్దీన్ కు



ఇద్దరు భార్యలు మొదటి బార్య కు పెన్షన్ రెండోవ బార్య కుమారుడికి ఉద్యోగం ఇవ్వాలని గౌరవ న్యాయ మూర్తి జడ్జ్ మెంట్ ఇవ్వడం జరిగింది ఇట్టి జడ్జ్ మెంట్ ను అమలు చేసి న్యాయం చేయలని సింగరేణి యాజమాన్యంను గత 18 సం"రాలుగా విన్నవించుకున్నా గాని పట్టించుకోలేదని ఈక్రమంలో నే రెండోవ బార్య యండి. కమురున్నీసాబెగం కుమారుడు సీరాజుద్దీన్ మరణించినాడు.మొదటి బార్య యండి యాకుబ్ భీ కి పెన్షన్ కూడా ఇవ్వలేదని వారి సమస్యలను పరిష్కారం చేయని కారణం వారు ఇరువురు ఆర్థికంగా ఎలాంటి ఉపాధి లేక ఇబ్బందులు పడుతు దినస్తితిలో ఉన్నారన తాజుద్దీన్ బార్య యాకూబ్బి కి పెన్షన్.కూతురు రేష్మా కు ఉద్యోగం ఇప్పించాలని కుటుంబ సభ్యులు ఎన్ హెచ్ ఆర్సి ఆండ్ డబ్ల్యూఈఓ కు అప్పీల్ చేసుకున్నందున వారి సమస్యలను పరిష్కరించాలని ఇల్లందు ఏరియా సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ సంస్థ జనరల్ మేజర్ ను కలిసి వివరాలు తెలియపరచి న్యాయం చేయాలని ఎన్ హెచ్ ఆర్సిఆండ్ డబ్ల్యూఈఓ సంస్థ తరుపున జనరల్ మేజర్ కు విన్న వించుకుటు వినతిపత్రం సమర్పించారు.

## వనపర్తి లో ట్రాన్స్పోర్ట్ లారీలను ఎక్సైజ్ అధికారులు తనిఖీ చేయాలి

**వనపర్తి, నేటిధాత్రి:**
వనపర్తి పట్టణంలో ప్రతిరోజు ఉదయం బయట నుండి వచ్చే ట్రాన్స్పోర్ట్ లారీలను అదేవిధంగా ఫ్లిప్ కార్ట్స్ లో కార్లలో బెల్లం తెప్పించే వారిని ఎక్సైజ్ అధికారులు తనిఖీలు నిర్వహిస్తే హైదరాబాద్ ఇతర ప్రాంతాల నుండి గుట్ట చప్పుడు కాకుండా బేల్లం కాటన్ లు పటికీ నవసాగరం నల్ల బెల్లం పట్టుబడుతుందని నిజాయితీపరులు ప్రజలు అంటున్నారు

నేటిధాత్రి
వరంగల్ హన్మకొండ



# ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు



**శాయంపేట, నేటిధాత్రి:** హనుమకొండ జిల్లా శాయంపేట మండలం గట్ల కానీపర్తి గ్రామంలో నాగార్జున పాఠశాలలో ఘనంగా శ్రీ క్రిష్ణాష్టమి వేడుకలు జరుపుకున్నారు. విద్యార్థిని విద్యార్థులు గోపికలు కృష్ణుని వేషాదారణతో అలరించి నృత్యం చేస్తూ అందరిని అలరించారు పాఠశాలలో ఏర్పాటు చేసిన ఉట్టి కొంటే పోటీ లో బస్వోజ శ్రీరామ్ తేజ మొదటి బహుమతి 1016 పొందినాడు మడికొండ అభిరామ్ ద్వితీయ బహుమతి 516 మోరె రాణా ప్రతాప్ తృతీయ బహుమతి 316 కన్సోలేషన్ బహుమతి 216 పల్లెబోఇన వర్షిత్ పొందినారు ఈ కార్యక్రమంలో కరస్పాం డెంట్ గుర్రం అశోక్ ప్రిన్సిపాల్ వినీష్ ఉపాధ్యాయులు రమేష్ రజినీ శైలజ మానస నాలీ కోమల వనజ పేరెంట్స్ బస్వోజు శ్రీనివాస్ మొదటి బహుమతి అందజేశారు.

# కులగణన చేస్తేనే బహుజనులకు మేలు

- బహుజన రాజ్యాధికారం కోసం పోరాటం చేయాలి.
- ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ ఓబిసి ప్రొపెసర్ చైర్మన్ డాక్టర్ కత్తి వెంకటస్వామి.
- సర్దార్ సర్వాయి పాపన్న ఆశయాలు నెరవేర్చాలి.
- గౌడ కులస్తులు రాజకీయ శక్తులుగా ఎదగాలి.
  మోకు దెబ్బ జాతీయ అధ్యక్షులు అమరవేణి నర్సాగౌడ్.
- ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 374 వ జయంతి వేడుకలు.
- సర్దార్ సర్వాయి పాపన్న విగ్ర కమిటీ, మోకుదెబ్బ ఆధ్వర్యంలో వేడుకలు.
- డివిజన్ వ్యాప్తంగా జయంతి వేడుకలకు తరలిన గౌడ కులస్తులు.
- హాజరైన కాంగ్రెస్ పార్టీ నేతలు వివిధ బహుజన సంఘాల నాయకులు.





**నర్సంపేట, నేటిధాత్రి:**
రాష్ట్రంలో కులగణన చేస్తేనే బహుజనులకు మేలు జరుగుతుందని జనాభా ప్రాతిపదికన అధిక శాతం ఉన్న బహుజనలు రాజ్యాధికారం కోసం పోరాడాలని తెలంగాణ ఉద్యమకారుడు, ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ ఓబీసీ చైర్మన్ ప్రొఫెసర్ డాక్టర్ కత్తి వెంకటస్వామి గౌడ్ పిలుపునిచ్చారు. తొలి బహుజన యోధుడు శ్రీశ్రీశ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 374వ జయంతిని పురస్కరించుకొని నర్సంపేట పట్టణంలోని పాకాల సెంటర్ లో ఆయన విగ్రహం వద్ద జయంతి వేడుకలను గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ,నర్సంపేట పట్టణ సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా మున్సిపాలిటీ పరిధి సర్వాపురంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వ్యవసాయ మార్కెట్, ఆర్డిఓ కార్యాలయం,ఎమ్మెల్యే కార్యాలయం మీదుగా బస్టాండ్,అంగడి సెంటర్, అంబేద్కర్ సెంటర్ నుండి పాకాల సెంటర్ వరకు గౌడ కులస్తులు సుమారు 500 ద్విచక్ర వాహనాలతో ర్యాలీ నిర్వహించారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహ కమిటీ అధ్యక్షుడు సోల్తి సారయ్య గౌడ్, గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ ల అధ్యక్షతన వేడుకలు జరగగా ముఖ్య అతిథులుగా ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ ఓబీసీ చైర్మన్ డాక్టర్ కత్తి వెంకటస్వామి గౌడ్, మోకుదెబ్బ జాతీయ అధ్యక్షులు అమరవేణి నర్సాగౌడ్, జాతీయ సెక్రటరీ జనరల్ రాగుల సిద్దిరాములు గౌడ్, కాంగ్రెస్ పార్టీ వరంగల్ జిల్లా అధికార ప్రతినిధి తక్కల్లపల్లి రవీందర్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ కత్తి వెంకటస్వామి గౌడ్ మాట్లాడుతూ జనాభాలో తక్కువ శాతం ఉన్న ఆదిపత్యవర్ణాలు రాజ్యాధికారం ఏలుతున్నారని అన్నారు. కులగణన జరగకుండా కొన్ని శక్తులు అడ్డుకుంటున్నాయని దీంతో రాజ్యాధికారంలో బహుజనులు అధికారం కోల్పోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బీసీలకు పెద్దపీట వేస్తున్నదని, గౌడ కులస్తులకు ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా నేడు దశలవారీగా నెరవేరుస్తున్నారని అందుకు ఉదాహరణ త్వరలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పిసిసి చీఫ్ పదవి గౌడ బిడ్డకు కేటాయిస్తున్నట్లు ప్రకటనలు రావడం నిదర్శనమన్నారు. బీసీలు ఏకమై రాజ్యాధికారాన్ని కైవసం చేసుకునే దిశగా ఎదగాలని ఈ సందర్భంగా డాక్టర్ కత్తి వెంకటస్వామి పిలుపునిచ్చారు. మోకుదెబ్బ జాతీయ అధ్యక్షులు అమరవేణి నర్సాగౌడ్ మాట్లాడుతూ గౌడ కులస్తుల ఐక్యతతోనే అన్ని హక్కులను సాధించుకోవచ్చని తెలిపారు. సర్దార్ సర్వాయి పాపన్న స్ఫూర్తితో బహుజనులు ఏకం కావలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. గౌడ కులస్తుల సమస్యల పరిష్కారం కోసం మోకుదెబ్బ గ్రామస్థాయి నుండి బలోపేతం చేయాలని ఆయన కోరారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి తక్కల్లపల్లి రవీందర్ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత గౌడ కులస్తుల కోసం ప్రత్యేక చొరవ చూపుతుందన్నారు. తాడిచెట్లు ఎక్కేటప్పుడు ప్రమాదాలు జరగకుండా రాష్ట్రవ్యాప్తంగా కాటమయ్య రక్షణ కవచాల పేరుతో సేఫ్టీ మోకులను పంపిణీ చేస్తున్నదని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఇటీవల ప్రకటించిన నామినేటెడ్ పదవుల్లో గౌడ కులస్తులకు మొదటి ప్రాధాన్యత ఇస్తున్నదని అలాగే కాంగ్రెస్ పీసీసీ చీఫ్ పదవి గౌడ బిడ్డలకు రాబోతున్నదని రవీందర్ రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్,జాతీయ ప్రధాన కార్యదర్శి కొండాపురం బాలరాజు గౌడ్, యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు రాగుల కిరణ్ కుమార్ గౌడ్,వరంగల్ కామారెడ్డి జిల్లాల అధ్యక్షులు గోపాగాని వెంకట్ గౌడ్,కొండగొని రవి గౌడ్,రాష్ట్ర ప్రచార కార్యదర్శి గోడిశాల సదానందం గౌడ్,రాష్ట్ర కార్యదర్శి మద్దెల సాంబయ్య గౌడ్, నాయకులు శీలం వీరన్న గౌడ్, మచ్చిక రాజు గౌడ్,బోడిగే మల్లేశం గౌడ్,జిల్లా ఉపాధ్యక్షులు జూలూరి హరిప్రసాద్ గౌడ్,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పంజాల వెంకట్ గౌడ్, జిల్లా కార్యదర్శి కొండి రాము గౌడ్, జిల్లా కోశాధికారి మర్ద గణేష్ గౌడ్, జిల్లా సలహాదారుడు రామగోని సుధాకర్ గౌడ్,డివిజన్ అధ్యక్షులు కందుల శ్రీనివాస్ గౌడ్, గుర్రం ప్రభాకర్ గౌడ్, డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ నాంపల్లి వెంకట్ గౌడ్, చెన్నారావు పేట మండల అధ్యక్షులు గోడిశాల మల్లయ్య గౌడ్,నల్లబెల్లి మండల అధ్యక్షులు పెరుమాండ్ల రాజ్ కుమార్ గౌడ్,గండి లింగయ్య గౌడ్, వల్లాల శ్రీహరి గౌడ్,మాదాటి శ్రీనివాస్ గౌడ్, దొమ్మటి పురుషోత్తం గౌడ్ గంధసిరి సాంబరాజు గౌడ్, తిప్పని రవీందర్ గౌడ్, బీసీ ప్రజా సంఘాల నాయకులు డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్,అబోతు రాజు యాదవ్ వివిధ మండలాలకు చెందిన గౌడ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులపై జరుగుతున్న దాడుల పట్ల నిరసన


**నర్సంపేట, నేటిధాత్రి:**
రాష్ట్రంలో రోజురోజుకు జర్నలిస్టులపై జరుగుతున్న దాదులను తీవ్రంగా ఖండి స్తున్నట్లు నర్సంపేట డివిజన్ సీనియర్ జర్నలిస్టు నాయకుడు గొడిశాల సదానం దం గౌడ్ తెలిపారు. కొడంగల్ నియోజక వర్గంలోని కొండారెడ్డిపల్లె గ్రామంలో న్యూస్ కవరేజ్ కోసం వెళ్ళిన మహిళా జర్నలిస్టులపై కొందరు వ్యక్తులు చేసిన దాడుల పట్ల నర్సంపేట డివిజన్ పరిధి ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ఆధ్వర్యంలో నర్సంపేట పట్టణంలో ర్యాలీ నిర్వహించి అమరవీరుల స్తూపం వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సదానందం గౌడ్ మాట్లా డుతూ మీడియా స్వేచ్ఛను హరించే విధంగా కొందరు అక్రమార్కులు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. మహిళా జర్నలిస్టులపై దాడులకు పాల్పడ్డ వ్యక్తులపై ప్రభుత్వం కఠిన



చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు బుర్ర వేణు గౌడ్, ముంతోజు కిరణ్, ఆగారపు స్వామి, మహాదేవుని జగదీష్,కందుల శ్రీనివాస్ గౌడ్ ,రాగంనరేందర్, పిట్టల కుమార్, మోహన్,నరేష్, రమేష్,శోభన్,ఇబ్రహీం,అఖిల్, సాయి,శ్రీకాంత్,రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

# 8వ తేదీన దయాల్ యువర్ డిపో మేనేజర్ కార్యక్రమం

**పరకాల, నేటిధాత్రి:**
హన్మకొండ జిల్లా పరకాలడిపో పరిధి లోని వివిధ మండలాల మరియు గ్రామాల ప్రజలకు, వ్యాపారస్తులకు, ఉద్యోగులకు మరియు విద్యార్థులకు 08 రోజున 3గంటల నుండి 4గంటల వరకు దయల్ యువర్ డిపో మేనేజర్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు డిపో మేనేజర్ రవిచెందర్ తెలిపారు. కావున ప్రజలు, వ్యాపారస్తులు,ఉ ద్యోగులు మరియు విద్యార్థులు 7382926174 గల నెంబర్ కు దయల్ చేసి ఆర్టీసీ అభివృద్ధి తమ యొక్క అమూల్యమైన సలహాలు, సూచనలు అదించాలని తెలిపారు.



# గణపతి ఉత్సవాల ఏర్పాట్లు

➤ ఏపనులను ప్రారంభించిన సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి

**నెక్కొండ, నేటిధాత్రి:**
యువత యూత్ ఆధ్వర్యంలో నెక్కొండ మండలంలోని అంబేద్కర్ కూడలిలో గణపతి నవరాత్రుల ఏర్పాట్లకు భూమి పూజ చేసిన టిసిసి సభ్యుడు , యువత యూత్ గౌరవ అధ్యక్షుడు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి పనులను ప్రారంభించారు అనంతరం రంజిత్ రెడ్డి మాట్లాడుతూ మండల కేంద్రంలో యువత యూత్ సుమారుగ 30 సంవత్సరాల నుండి గణపతి నవరాత్రులను గ్రామస్తుల సహాయ సహకారాలతో వారి శక్తి కొద్ది నిర్వహిస్తున్నారని .అందులో భాగంగా ఈ సంవత్సరం కూడా గణపతి నవరాత్రి ఉత్సవాల ఏర్పాట్లకు ఇప్పటినుండి ఏర్పాట్లు చేస్తున్నారని ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో గణపతి ఉత్సవాలను జరుపుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యువత యూత్ అధ్యక్షుడు శ్రీరంగం సంపత్, యువత యూత్ సభ్యులు మొడెం సురేష్ ,గంధం సుధాకర్, చల్లా శ్రీపాల్ రెడ్డి ,మెరుగు విజయ్ , మహమ్మద్ అన్వర్ , కుసుమ చెన్నకేశవులు, పేరాల ఉపేందర్, కొల్లు హరిప్రసాద్, కొల్లు రామచంద్రారెడ్డి, జీజుల బిక్షపతి,తదితరులు పాల్గొన్నారు.



# వరంగల్ లో నోవా అగ్రో ఏజన్సీస రిటైలర్ మీట్

**నేటిధాత్రి, వరంగల్ తూర్పు:**
నోవా అగ్రి గ్రూప్ మరియు అయ్యప్ప ఆగ్రో ఏజన్సీస్, వరంగల్ వారి ఆధ్వర్య ంలో వరంగల్ లో రిటైలర్స్ మీట్ కార్యక్ర మం వైభవంగా జరిగింది. ఈ కార్యక్ర మంలో నోవా అగ్రి గ్రూప్ తరపున అయ్యప్ప ఆగ్రో ఏజన్సీస్ - వరంగల్ యజమాని మధుసూదన్ రెడ్డిని కంపె నీ యొక్క డిస్ట్రిబ్యూటర్‌గా పరిచయం చేశారు. ఈ కార్యక్రమంలో నోవా అగ్రిటెక్ డైరెక్టర్ చెరుకూరి రాజేష్ మాట్లాడుతూ, ఈ జనవరి 22న నోవా అగ్రిటెక్ లిమిటెడ్ పబ్లిక్ ఇష్యూ ద్వారా మార్కెట్లోకి అడుగుపెట్టి విజయవ ంతంగా 144 కోట్ల రూపాయలను సమీకరించి, షేర్ మార్కెట్‌లో లాభాల బాటలో నడుస్తుంది. ఐపిఒ ద్వారా సమీకరించిన నిధులనుండి 14.20 కోట్లతో కొత్త ఫార్ములేషన్ ప్లాంట్ ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. నోవా అగ్రి గ్రూప్ సౌత్ ఇండియా నేషనల్ మార్కెటింగ్ మేనేజర్ కె. హర్షవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ, ఈ



ఆర్థిక సంవత్సరంలో కొత్తగా మార్కెట్లోకి ప్రవేశపెట్టబడిన నూతన ఉత్పాదనలు సమర్ధవంతంగా పనిచేస్తున్నాయని, రాబోయే కాలంలో కూడా మరిన్ని నాణ్యమైన ఉత్పాదనలను తయారు చేసేందుకు సిద్ధంగా ఉన్నామని వివరించారు. తెలంగాణ జోనల్ మేనేజర్ ప్రశాంత్ మాట్లాడుతూ, తెలంగాణ వ్యాప్తంగా బలమైన డీలర్ నెట్‌వర్క్‌తో నోవా అగ్రి గ్రూప్ రైతు సోదరులకు అందుబాటులో నాణ్యమైన ఉత్పాదనలను అందిస్తుంది. దీనికోసం సహకరిస్తున్న డీలర్ మిత్రులకు ధన్యవాదాలు, మీరు మాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునేందుకు ప్రతి నిత్యం కృషి చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నోబుల్ సతీష్, క్రాంతి రమేష్, రావుల అనిల్ తదితరులు హాజరయ్యారు.

# ఓరుగల్లులో పూర్వ విద్యార్థుల సమ్మేళనం



◆ ఒకే వేదికపై కలుసుకున్న శ్రీవేంకటేశ్వర పాఠశాల 2000-2001 ఎస్ఎస్సి బ్యాచ్

**నేటిధాత్రి, వరంగల్ తూర్పు:**
ఒకే పాఠశాలలో ఒకే తరగతి గదిలో చదువుకున్న పూర్వ విద్యార్థులు, ఒకే వేదికపై కలుసుకున్న అద్భుత సన్నివేశం వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని ఉర్సు, శ్రీ వెంకటేశ్వర పాఠశాలలో నెలకొంది.. 2000-2001 పదో తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆదివారం కలుసుకున్నారు. ఆనాడు పాఠశాలలో చదువుకున్న సమయంలో తమకున్న తీపి జ్ఞాపకాలను పూర్వ విద్యార్థులు నెమరు వేసుకున్నారు. ఇప్పుడు ఎవరెవరు ఏం చేస్తున్నారు అని తెలుసుకున్నారు. ఒక్కొక్కరుగా తమ అనుభవాలను సాటి పూర్వ విద్యార్థుల సమక్షంలో పంచుకున్నారు. ఇన్నాళ్ల తర్వాత ఇంత గొప్పగా ఇక్కడ కలవడం మరిచిపోలేని జ్ఞాపకం అని అనుకున్నారు. తాము ఎక్కడ ఉన్నా, ఎలా ఉన్నా ప్రతి ఏటా ఇలాగే కలుసుకోవాలని అనుకున్నారు. ఈ సందర్భంగా తమకు పాఠాలు నేర్పిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. వారికి పాదాభివందనం చేశారు. అనంతరం ఉపాధ్యాయులు పూర్వ విద్యార్థులు కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఇంత మంచి కార్యక్రమాన్ని నిర్వహించిన సందర్భంగా అభినందించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస్ , మధుసూదన్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, దావూద్, ప్రభాకర్ రెడ్డి, విద్యాసాగర్, సదానందం, శ్రీనివాస్, భిక్షపతి, విద్యార్థులు వనం అనిల్, దుగ్గి శెట్టి సంతోష్, చీర భరత్ కుమార్, వెల్దండి శ్రీధర్, కుండే మురళి, కమటం వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# ఓ బి. సి సదస్సుకు కదిలిన ఉమ్మడి వరంగల్ జిల్లా న్యాయవాదులు

**హనుమకొండ, నేటిధాత్రి:**
హైదరాబాద్ లోని మాసబ్ ట్యాంక్ వద్ద గల జవహర్ లాల్ నెహ్రూ ఫైన్ ఆర్ట్స్ ఆడిటోరియం లో ఆదివారం జరిగి నహా ఓ.బి. సి న్యాయవాదుల రాష్ట్ర సదస్సుకు హనుమకొండ లోని ఉమ్మడి జిల్లా న్యాయవాదులు తరలివెళ్లారు. బ్రిటిష్ పాలన లో 1931 లో జరిగిన హా హా బి. సి గణన తరువాత ఇప్పట వరకు మళ్లీ జరగలేదని దీనికి ఆధిపత్య వర్గాలతో కూడిన రాజకీయ పార్టీలు అడ్డు పడుతున్నాయని పలువురు బి. సి న్యాయవాదులు వాపోతున్నారు. రాజకీ య పార్టీలు ప్రతిపక్షం లో ఉన్నపుడు ఒక మాట అధికారం లో ఉన్నపుడు ఒక మాట మాట్లాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వాలు వెంటనే కులగణన జరిపి రాబోయేహా స్థానిక సంస్థల ఎన్నికల్లో బి. సి లకు న్యాయం చెయ్యాలని కోరుకుంటున్నా రు.




ఇందుకోసం బి. సి రాజకీయ నాయకు లు అందరూ ఒకటై ప్రభుత్వాలపై ఒత్తిడి చెయ్యాలని డిమాండ్ చేశారు. ఇట్టి సమావేశానికి వెళ్లిన వారిలో న్యాయవాదులు జీవన్ గౌడ్, ముకుంద రావు, నరేందర్, దయాకర్, విజేందర్, రమేష్ మరియు పలువురు న్యాయవాదులు ఉన్నారు.

# బెతేల్ ఆశ్రమంలో ఘనంగా మథర్ థెరిస్సా జయంతి

**పరకాల, నేటిధాత్రి:**
మదర్ థెరిస్సా జయంతిని పురస్కరిం చుకొని హన్మకొండ జిల్లా పరకాల మున్సిపాలిటీలో గల ఒకటో వార్డులో సిఎస్ఐ బేతల్ ఆశ్రమంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించినారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మడికొండ సంపత్ కుమార్ మాట్లాడుతూ ప్రేమ శాంతిని ఏర్పరుస్తుందని,ఈ ప్రపంచం లో ఐక్యమత్యానికి దారి చూపగలిగేది కేవలం పవిత్రమైన ప్రేమ మాత్రమే అంటూ ఎంతోమంది అనాధలకు ప్రేమను పంచిన గొప్ప మాతృమూర్తి తెరిసా పంచిందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది



విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ జర్నలిస్ట్ తిరుపతి రెడ్డికి ఘన నివాళులు



**నర్సంపేట, నేటిధాత్రి:**
నర్సంపేట ప్రాంత సీనియర్ జర్నలిస్ట్ సిరిపుం ం తిరుపతిరెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ నేపథ్యంలో మృతి పట్ల నర్సం పేట డివిజన్ పరిధి ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ఆధ్వర్యంలో నర్సంపేట పట్టణం లోని అమరవీరుల స్థూపం వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులకు సంతాపం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు గోడిశాల సదానందం గౌడ్, బుర్ర వేణు గౌడ్, ముంతోజు కిరణ్, ఆగారపు స్వామి, మహాదేవుని జగదీష్,కందుల శ్రీనివాస్ గౌడ్ ,రాగంనరేందర్, పిట్టల కుమార్, మోహన్,నరేష్, రమేష్,శోభన్,ఇబ్రహీం,అఖిల్, సాయి,శ్రీకాంత్, రాజేందర్, తదితరులు పాల్గొన్నారు

## పరకాల పట్టణంలో పలు కాలనీలలో చెత్త(కంపు)కుప్పలు

▶▶చెత్తడబ్బాలను ఏర్పాటుచేయాలనీ కాలనివాసుల వేడుకోలు

▶▶చెత్త నిల్వఉండటంతోదుర్వసన,పందుల స్వైర విహారం





**పరకాల, నేటిధాత్రి:**
హన్మకొండ జిల్లా పరకాల పట్టణంలో మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం కళ్ళకు కట్టినట్టుగా కనపడుతుందని చెప్పవచ్చు.పట్టణంలోని సాయినగర్ కాలనీ మరియు శ్రీనివాస కాలనీలో చెత్త మరియు కూరగాయల వ్యర్థాలు,ప్లాస్టిక్ వ్యర్థాలు కుప్పలు కుప్పలుగా దర్శనమిస్తున్నాయి.పద్మశాలి భవన్ కి వెళ్లే దారిలో ఎస్బిఐ ఏటీఎం సమీపంలో మరియు సూర్య హాస్పిటల్ సమీపంలోని ట్రాన్స్ఫర్మర్ వద్ద చెత్త చాలా రోజులుగా ఎక్కువగా మొత్తంలో నిల్వ ఉండటంతో దుర్వసన రావడం జరుగుతుందని కాలాని వాసులు వాపోతున్నారు.ఇది వర్షాకాలమని మరిచిన అధికారులు ప్రజల ఆరోగ్యాలతో చెలగాటండుతున్నారనే చెప్పుకోవచ్చు,గత కొద్దిరోజుల నుండి ఆ కాలనీలలోకి ఎలాంటి చెత్తను సేకరించే మున్సిపాలిటీ వాహనాలు రావడంలేదని ఇలా నిర్లక్ష్యం చూపిస్తున్న అధికారులే మా ఆరోగ్యాల విషయంలో బాధ్యత వహించాలని అన్నారు.మున్సిపాలిటీ అధికారులు తమ గురించి ఆలోచించి చెత్త వ్యర్థాలను సిబ్బందిచే తొలగించాలని కాలనివాసులు కోరుతున్నారు.నిల్వఉండటంవలన పందులు విహరిస్తున్నాయని వాటివలన అనేకరోగాలు సంబవించే అవకాశం ఉందని తమ ఆరోగ్యాలమీద దృష్టిసారించాలని కోరారు.

### కాలనిలల్లో చెత్త డబ్బాలను ఏర్పాటు చేయాలి

గతంలో పలు పత్రికల్లో చెత్తడబ్బాలను ఏర్పాటు చేయాలనీ కథనాలు వచ్చినప్పటికి అధికారులలో మాత్రం ఎలాంటి స్పందన లేకపోవడం చాలా బాధాకరం.డబ్బాలను ఏర్పాటు చేసినట్టయితే దోమల బారినుండి,సీజనల్ వ్యాధులనుండి కాలని వాసుల ఆరోగ్యలను కాపాడినవరావుతారని ఎప్పటికైనా అధికారులు స్పందించి చెత్తడబ్బాలను ఏర్పాటు చేసి శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు.

## నెక్కొండలో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

▶▶శ్రీకృష్ణుని వేషధారణలో ప్రజలను ఆకట్టుకున్న చిన్నారులు







**నెక్కొండ, నేటిధాత్రి:**
నెక్కొండలోని శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో సోమవారం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కృష్ణాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకొని గోమాతకు విశేష పూజలు జరిపారు. గోమాతకు షోడశోపచార పూజ చేసి పండ్లు కూరగాయలు నివేదించారు. కృష్ణ అష్టోత్తర శతనామార్చన చేశారు. శ్రావణ సోమవారాన్ని పురస్కరించుకొని రుద్రాభిషేకం చేశారు. భక్తుల కోరిక మేరకు అఘోర గౌరీ పాశుపత రుద్ర హోమం చేశారు. శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామి కి, ఆంజనేయ స్వామికి, హనుమత్ లక్షణ సమేత సీతారామచంద్రస్వామికి గోత్ర నామాదులతో అర్చన చేశారు. ఆలయ అర్చకులు శాస్త్రి ఆధ్వర్యంలో వేద జ్యోతిష పండితులు, జ్యోతిష వాస్తు బ్రహ్మ శ్రవణ్ శాస్త్రి పర్యవేక్షణలో పండితులు గోపాలకృష్ణమూర్తి శర్మ ,నిఖిల్ శర్మలు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘ ప్రతినిధులు, శ్రీ రామలింగేశ్వర సేవా సమితి సభ్యులు గన్ను సత్యం, గన్ను కృష్ణ, కిషన్, గుమ్మడవల్లి లక్ష్మీనారాయణ, బొల్ల శివకుమార్, రాజ్ కుమార్ , స్కూల్ కరస్పాండెంట్ అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### శ్రీకృష్ణుని వేషధారణలో చిన్నారులు

మండలంలోని పలు గ్రామాలలో శ్రీకృష్ణాష్టమి సందర్భంగా చిన్నారులను శ్రీకృష్ణుని వేషధారణలో అలంకరించిన తల్లిదండ్రులు ఆనంద ఉత్సవాల్లో మునిగితేలారు .అనంతరం శ్రీకృష్ణుని వేషధారణలో ఉన్న చిన్నారులను చూసేందుకు ఆయా గ్రామాల్లోని ప్రజలు ఆసక్తిగా చూశారు.

# మాదిగలకు వ్యతిరేక ఉద్యమం కాదు

▶▶రిజర్వేషన్లు కాపాడడమే మా లక్ష్యం

▶▶వర్గీకరణకు వ్యతిరేకం మాత్రమే

▶▶వర్గీకరణ అనేది రాజ్యాంగ విరుద్ధం

▶▶నిజమైన అంబేద్కరిస్టులు గా రాజ్యాంగాన్ని కాపాడుతాం





ఎల్లారెడ్డిపేట మండల కన్వీనర్ గా ఎడ్ల సందీప్

**ఎల్లారెడ్డిపేట, నేటిధాత్రి:**
ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక కమిటీ ఆధ్వర్యంలో మండల హడక్ కమిటీ ఎన్నుకున్నారు. ముఖ్య అతిథులుగా మాల సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి ఎడ్ల రాజ్ కుమార్ మరియు మాల మహానాడు రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు రొడ్డ రామచంద్రం ఈ కార్యక్రమానికి హాజరై "మేం మాదిగలకు వ్యతిరేకం కాదు... కావాలని అగ్రవర్ణ పార్టీలు మమ్మల్ని వ్యతిరేకులుగా చిత్రీకరిస్తున్నారు" నిజమైన అంబేద్కరిస్టు గా మేము రాజ్యాంగానికి కట్టుబడి ఉంటాం కనుక వర్గీకరణ అనే అంశం రాజ్యాంగ విరుద్ధం కావున దానికి వ్యతిరేకంగా పోరాడడం అంబేద్కరిస్టులుగా మా బాధ్యత... దేశంలో బిజెపి, కాంగ్రెస్ పార్టీలు షెడ్యూల్ కులాల్లోని వారందరిని విభజించి పాలించాలనే ఉద్దేశంతో మాత్రమే వర్గీకరణ అంశాన్ని మద్దతిస్తున్నాయని అది దేశంలోని షెడ్యూల్ కులాల వినాశనానికి కారణ మవుతుందని అన్నారు. అలాగే రాష్ట్రంలో రేవంత్ రెడ్డి మాలలపై కోపంతో వర్గీకరణను మద్దతిస్తూ అసెంబ్లీలో వర్గీకరణ నీ చేస్తామని తన అగ్రవర్ణ కుట్రను బయటపెట్టాడు. రేవంత్ రెడ్డికి షెడ్యూల్ కులాల్లోని సమస్యలు పరిష్కరించడం తెలియదు కానీ వారి మధ్య చిచ్చులు పెట్టి గెలవడం మాత్రం తెలుసు అని అన్నారు. వర్గీకరణ అనే భూతాన్ని ముందు పెట్టి భవిష్యత్తులో రిజర్వేషన్లు తీసేయాలని కుట్ర తోటే అగ్రవర్ణ పార్టీలు ఈ ద్రోహానికి పాల్పడుతున్నాయని అన్నారు. మళ్లీ 2000 సంవత్సరాల వెనుకకు తీసుకెళ్లి షెడ్యూల్ కులాలను బానిసల్లాగా ఎలాంటి హక్కు లేకుండా చేయాలనేది వాళ్ళ కుట్ర అని అన్నారు. ఉత్తర భారత దేశంలో చమర్ లు వర్గీకరణకు వ్యతిరేకంగా ఉన్నారని అన్నారు.

### మందకృష్ణ నే మాదిగ వర్గాన్ని బిజెపికి, ఆర్ఎస్ఎస్ కి అమ్మేస్తున్నారు

వర్గీకరణ ఉద్యమం అని మాదిగలకు చెప్పి వారి మనోభావాలను స్వార్థంకు ఉపయోగించుకొని మాదిగలను మోసం చేస్తూ మిగతా ఉపకులాల పైన విషం జల్లే ప్రయత్నం చేస్తున్నాడు మందకృష్ణ మాదిగ. గత కొద్దికాలం నుండి మందకృష్ణ బిజెపికి షెడ్యూల్ కులాలకు శత్రువు అయినటువంటి ఆర్ఎస్ఎస్ కు బంటులా పని చేస్తున్నాడని,అలాంటి వ్యక్తి మాలలను మనువాదులు అనడం హాస్యాస్పదంగా ఉంది. వర్గీకరణకు వ్యతిరేకంగా అంబేద్కరిస్టులు పాల్గొంటారని వారికి రాజ్యాంగమే ప్రధాన ఎజెండా అని వారికి మాల,మాదిగ , మిగతా ఉప కులాలు అనే తేడా ఉండదని స్పష్టం చేశారు. మందకృష్ణ మాదిగ నిజంగా అంబేద్కరిస్టు అయితే షెడ్యూల్ కులాల్లోని రిజర్వేషన్లు 15 నుండి 30 శాతానికి పెంచాలని ఉద్యమం చేయాలి.షెడ్యూల్ కులాలను విభజించే ఉద్యమాన్ని విడిచిపెట్టాలని అన్నారు.

### మాయావతికి, చంద్రశేఖర్ ఆజాద్ ప్రత్యేక కృతజ్ఞతలు

వర్గీకరణకు వ్యతిరేకంగా పోరాటం చేస్తున్న బహుజన సమాజ్ పార్టీ జాతీయ అధ్యక్షురాలు అయిన మాయావతి గారికి మరియు ఆజాద్ సమాజ్ పార్టీ అధ్యక్షుడైన చంద్రశేఖర్ ఆజాద్ గారికి షెడ్యూల్ కులాల్లోని ఉపకులాల మరియు వర్గీకరణ వ్యతిరేక కమిటీ తరఫునుండి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం.

### హడక్ కమిటీ మండల కన్వీనర్ గా ఎడ్ల సందీప్

### ట్రెజరర్ గా గట్టుపల్లి రవి

హాడక్ కమిటీ మండల కన్వీనర్ గా ఎడ్ల సందీప్ ని నియమించారు. ట్రెజరర్ గా గట్టుపల్లి రవి,కో కన్వీనర్లుగా సుంకరి రాజమల్లు, ఉడుగుల సురేందర్, రామిండ్ల సూర్యం, కొర్రీ అనిల్, కడగొండ అంజయ్య, పాటీ నరసింహులు, ఉత్తం బాలయ్య, గడ్డి సురేష్, చంటి నరసయ్య, అంబటి రవి, నీరటి రాజు, రేసు జగన్ లు నియామకమయ్యారు.

## షరతులు ఎత్తివేసి 2లక్షల రుణమాఫీ తక్షణం అమలు చేయాలి

▶▶ఈరోజు కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా జయప్రదం చేయండి

▶▶ఎఐకెయస్ తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం పిలుపు



**కారేపల్లి, నేటిధాత్రి:**
ఎన్నికల హామీ మేరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రెండు లక్షల రూపాయలు రుణ మాఫీ ఆచరణ రాష్ట్రంలో కేవలం 50 శాతం మాత్రమే అయినది. ఖమ్మం జిల్లాలో ఇది 30 శాతం మాత్రమే అయినదని. రాష్ట్రంలో 41,78,892 మంది రైతులకు రుణమాఫీ అవ్వవలసి ఉండగా ఇప్పటివరకు 22 లక్షల లోపు రైతులకు మాత్రమే రుణమాఫీ వచ్చింది ఖమ్మం జిల్లాలో 3,71, 152 మంది రైతులకు గాను 1,15, 343 మంది రైతులకు మాత్రమే రుణమాఫీ అయిందని 31 వేల కోట్లు మాఫీ చేస్తామని ప్రకటించిన ప్రభుత్వం మూడు విడతల్లో 18 వేల కోట్లు మాత్రమే మాఫీ చేసిందని దీనివల్ల రైతాంగం తీవ్ర నిరాశ ఆందోళనకు గురి అవుతున్నారు రేషన్ కార్డు పట్టాదారు పుస్తకం పిఎంకెఎస్ నిబంధనలు రెండు లక్షలకు పైబడి ఉన్న మొత్తం చెల్లిస్తేనే రుణమాఫీ వర్తిస్తుందని నిబంధన వలన లక్షలాదిమంది రుణమాఫీ కి దూరము అవుతున్నారు రేషన్ కార్డుతో సంబంధం లేకుండా అందరికీ రుణమాఫీ అమలు అవుతుందని మంత్రులు చెబుతున్న వ్యవసాయ అధికారులకు దరఖాస్తులు చేసుకుంటున్నా ఎప్పుడు రుణమాఫీ అవుతుందో స్పష్టత లేదని సిపిఐ సింగరేణి మండల కార్యదర్శి బోళ్ళ రామస్వామి తెలిపారు. రేషన్ కార్డులు పట్టాదారు పాస్ పుస్తకం పిఎంకెఎస్ నిబంధన లాంటి షరతులు ఎత్తివేసి అందరికి రుణమాఫీ తక్షణం అమలు చేయాలి. 2లక్షలపైన ఉన్న రుణం మొత్తం చెల్లించాలనే నిబంధనలో సడలించాలి. పహనిల మీద ఇచ్చిన పంట రుణాలు చనిపోయిన రైతుల పంట రుణాలను కూడా బేషరత్తుగా రద్దు చేయాలి. నిర్దిష్ట సమయంలో కుటుంబ నిర్ధారణ సాంకేతిక సమస్యలు పరిష్కరించి అందరికీ రుణమాఫీ పూర్తి చేయాలి. అని కారేపల్లి సిపిఐ మండల కార్యాలయం వద్ద నాయకులు మాట్లాడుతూ ఈరోజు ఖమ్మం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే ధర్నాలో రైతులందరూ పాల్గొని జయప్రదం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు ఉంగరాల సుధాకర్ చెరుకూరి నరసయ్య మాంగు తురక మల్లేష్ చింతల హనుమంతు హర్సింగ్ బావుసింగ్ అక్కుల రామకృష్ణ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## కూలీలకు ఆర్థిక సహాయ, భీమా పథకాలను అమలు చేయాలి

♦డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి. శంకర్




**హసన్ పర్తి, నేటిధాత్రి:**
గ్రామీణ ఉపాధి హామీ కూలీలకు ఏడాదికి 12000 వేల రూపాయల ఆర్థిక సహాయ, భీమా పథకాలను వెంటనే అమలు చేయాలని దళిత బహుజన ఫ్రంట్ (డిబిఎఫ్) జాతీయ కార్యదర్శి పి.శంకర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హనుమకొండ లోని పబ్లిక్ గార్డెన్‌లో కూలీలకు భీమా పథకాన్ని మరియు ఆర్థిక సహాయ పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం వేంటనే ప్రారంభించాలని డిబిఎఫ్ అధ్వర్యంలో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి శంకర్ మాట్లాడుతూ రాష్ట్ర శాసన సభ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ తన ఎన్నికల మ్యానిపెస్టోలో భూమి లేని రైతులకు, కూలీలకు రైతు భీమా పథకాన్ని కూలీలకు అమలు చేస్తామని ఇచ్చిన హామీని వేంటనే అమలు చేయాలని కోరారు. అదేవిధంగా కూలీలకు సంవత్సరానికి 12000/- వేల రూపాయల ఆర్థిక సహాయ పథకానికి బడ్జెట్ల లో నిధులు కేటాయించినప్పటికి పథకం అమలులో కాలయాపన ఎందుకు చేస్తున్నారని ప్రశ్నించారు? ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు రౌతు రమేష్, విసికే పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు జిలకర శ్రీనివాస్, డిబిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్, డిబిఎఫ్ రాష్ట్ర మహిళ నాయకురాలు బొర్ర సంపూర్ణ, జిల్లా కార్యదర్శి మేకల అనిత, బౌతు రాధ, నాయకులు బట్టి చెన్నయ్య, మచ్చ దేవేందర్, రాజా సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ పై హత్యాచారాన్ని తీవ్రంగా ఖండిస్తూ

▶▶ప్రభుత్వం కఠినంగా శిక్షించాలి

▶▶తెలంగాణ రాష్ట్ర మానవ హక్కుల సంఘం





**కాప్రా, నేటిధాత్రి:** సోషల్ జస్టిస్ ఫర్ ఇంటర్నేషనల్ సివిల్ రైట్స్ కౌన్సిల్ మరియు నేషన్ ఆంటీ క్రైమ్ అండ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా తెలంగాణ రాష్ట్ర సామాజిక న్యాయమండలి.. గెట్ టు గెదర్ పరిచయ వేదిక కార్యక్రమం... షామీర్పేట్ కట్ట మైసమ్మ దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించారు.. సంస్థ ఆర్గనైజేషన్ టీం సభ్యులందరూ పాల్గొనడం జరిగినది..
ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మానవ హక్కుల సంఘం అధ్యక్షులు చెరుకు రమేష్ మాట్లాడుతూ ... డిసెంబర్ 9న కలకత్తా రాష్ట్రంలో విధి నిర్వహణలో ఉన్న డాక్టర్ పై హత్యాచారాన్ని తీవ్రంగా ఖండిస్తూ,, మహిళలకు రక్షణ దిశగా ప్రభుత్వాలు ఉండాలని,, మహిళలపై ఎలాంటి ఘటనలు జరగకుండా ప్రభుత్వం కఠినమైన చర్యలు తీసుకొని మహిళలకు చట్టపరంగా, రక్షణ కల్పించి, న్యాయం చేయాలని సూచించారు.. అనంతరం... ఆర్గనైజేషన్ విధానాల గురించి ప్రజలకు స్వచ్ఛందంగా అందించే సేవలను ,, భారత రాజ్యాంగం కల్పించిన హక్కులను ప్రజలు ఉపయోగించుకునే విధంగా ప్రాథమిక హక్కులను, కల్పించే దిశగా మనం తోడ్పాటు గా ఉండాలని ,, ప్రజాస్వామ్యంలో చట్టం, న్యాయం,, అందరికీ సమానంగా ఉండాలని,.. సమానత్వంగా స్వేచ్ఛగా జీవించే హక్కులు,, వెట్టి చాకిరి కట్టు బానిసత్వం బాల కార్మిక వ్యవస్థ నిషేధం గురించి,
మత వ్యవహారాల నిర్వహణలో స్వేచ్ఛ,,
రాజ్యాంగ పరివారపు హక్కులు,
గురించి ప్రధానంగా మాట్లాడుకోవడం జరిగింది.. ప్రభుత్వం,,
ప్రభుత్వ అధికారుల పట్ల,,
మన సామాజిక న్యాయమండలి సభ్యులు గౌరవప్రదంగా ఉండాలని సూచించారు.....కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ సురేష్ సింగ్
వర్కింగ్ ప్రెసిడెంట్
రంగ శ్రీనివాస్ గౌడ్,,
ఉమెన్ సెల్ వైస్ ప్రెసిడెంట్
బీసాబోయిన శిరీష ,,,
అడ్వైజర్ కనోజియా రేఖ
ఉమెన్ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్
మైలారం పద్మావతి,,,
సెక్రెటరీ మంచినీళ్ళ లక్ష్మణ్,,,
ఉమెన్ సెల్ సెక్రెటరీ
తప్పెట సుజాత,,
ఫౌండేషన్ బోర్డు
ఇల్లందుల ప్రభాకర్,,,
బిడ్ల జ్యోతి ,,,
అజ్మీర కృపాకర్ నాయక్,,
దొడ్డ నాగేశ్వరరావు,
మహమ్మద్ అక్బర్, గడ్డం వినోద్, జగదీష్, బత్తుల సాయి తేజ,, అనసూజ ,, జైస్వాల్ మాధవి,,
కట్ట అనుష,,పిల్ల ప్రియ,, కవిత,, వరలక్ష్మి,, సులోచన,,
రాజేష్ సాంగ్వన్,సన్యద టీవీ న్యూస్ రిపోర్టర్ అంబాల సురేష్,భాను ప్రకాష్. తదితరులు కార్యక్రమం పాల్గొని విజయవంతం చేయడం జరిగినది..

## జిల్లా పోలిసు అధికారులతో సమీక్షా సమావేశం








**మహబూబ్ నగర్ జిల్లా, నేటిధాత్రి:**
సోమవారం రోజు మహబూబ్ నగర్ జిల్లా పోలిసు ప్రధాన కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా పోలీసు అధికారులతో సమీక్షా సమావేశం జిల్లా ఎస్పీ, నిర్వహించరు.ఈసందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ .. వచ్చే నెలలో వినాయక చవితి సందర్భంగా వినాయక విగ్రహాల ప్రతిష్టాపన మరియు నిమజ్జన సందర్భంగా ప్రతి గ్రామము నందు శాంతి కమిటీ సమావేశాలు జరిపించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతియుత వాతావరణంలో విగ్రహాల ప్రతిష్ట అయిన రోజునుండి నవరాత్రుల సమయంలో అలాగే నిమజ్జనం సందర్భంగా ప్రతిరోజూ పోలీసు నిఘా పెంచాలని అన్నారు. డయల్ 100 కాల్ రాగానే వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని సమస్య పరిష్కరించాలని, బ్లూకోల్ట్స్, పెట్రోల్ కార్ నిరంతరం 24%ఇ%7 గస్తీ నిర్వహించాలని సూచించారు. ప్రజలకు ఎల్లపుడు అందుబాటులో వుంటూ ప్రజల సమస్యలను తీర్చాలని, ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా తక్షణమే స్పందించాలని సూచించారు. సిబ్బంది, అధికారులు అందరూ విధులు సక్రమంగా నిర్వహించడం ద్వారానే శాంతిభద్రతలు అదుపులో ఉంటాయని సూచించారు. ప్రస్తుతం సైబర్ నేరాలు చాలా జరుగుతావులున్నాయని నేరగాళ్లు అమాయకులైన ప్రజలకు మాయమాటలు చెప్పి రకరకాలుగా నేరాలకు పాల్పడుతున్నారు. కాబట్టి అధికారులందరూ మీ జ్యూరిడిక్షన్ నందు గల గ్రామాలనందు ప్రజలందరినీ సైబర్ నేరాల బారిన పడకుండా మీసిబ్బంది ద్వారా అవగాహనా సదస్సులు నిర్వహించాలని పోలీస్ అధికారులకు ఆదేశాలిచ్చారు. మొబైల్ దొంగతనాలు చాలా జరుగుతున్న నేపథ్యంలో, మొబైల్ పయినవెంటనే ప్రజలు సి ఈ ఐ ఆర్ పోర్టల్ నందు లాగిన్ అయ్యి తమ వివరాలను పోర్టల్ నందు పొందు పరచాలని ఆలా చేస్తే పోయిన మొబైల్ ద్వారా ఎలాంటి ఇబ్బందులు ఉండవని ప్రజలకు తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ రాములు, డీఎస్పీ వెంకటేశ్వర్లు, డీసీఆర్ బీ డీఎస్ పీ రమణా రెడ్డి, సైబర్ క్రైమ్ డీఎస్ పీ సుదర్శన్, సీఐ /ఇన్స్పెక్టర్ మరియు ఎస్ ఐ లు పాల్గొన్నారు.

## 'సహారా' బాధితుల పోరుబాట..!

➢అయ్యా ముఖ్యమంత్రి గారు సహారా బాధితులకు న్యాయం చేయండి!!

➢రాజన్న సిరిసిల్ల జిల్లాలో లక్షకు పైగా బాధితులు!

➢రావాల్సింది రూ.500 కోట్లకు పైనే..!!



**వేములవాడ, నేటిధాత్రి:**
వేములవాడ లోని నాంపల్లి సమీపంలో పలువురు బాధితులు సమావేశమై చర్చించుకుంటున్న విషయాల్లో పలు విషాద ఆర్తనాదాలు వెలుగు చూస్తున్నాయి ! పిల్లల చదువుల కోసం ఒకరు.. అమ్మాయి వివాహం కోసం మరొకరు.. వృద్ధాప్యంలో చేయూత కోసం ఇంకొకరు.. ఇలా ఒక్కొక్కరిది ఒక్కో ఆశ. ఒక్కో ఆలోచన. డబ్బులు పొదుపు చేసుకుంటే భవిష్యత్తులో ఉపయోగ పడతాయనేది సామాన్య, మధ్యతరగతి ప్రజలందరి అభిలాష. అలాంటి వారికి లాభాలను ఆశ చూపించి, పేద ప్రజల నుంచి కోట్లాది రూపాయలు డిపాజిట్ల రూపంలో వసూలు చేసింది సహారా ఇండియా సంస్థ. కష్టపడి ఒక్కో రూపాయి పోగుచేసుకుని, దాచుకున్న ప్రజల డబ్బులు తిరిగి ఇవ్వకుండా కాలయాపన చేస్తుంది. అగ్రిగోల్డ్ కన్నా పెద్ద ఎత్తున ప్రజలను వంచించింది. ఇచ్చిన బాండ్ల సమయం ముగిసిన తర్వాత కూడా డబ్బులు ఇవ్వకుండా రెన్యువల్ చేస్తూ సిఆర్‌సిస్ పోర్టల్ ద్వారా దగా చేస్తూ వస్తోంది. అయ్యా ముఖ్యమంత్రి గారు మీరు అన్న మాపై దాయచూపి మేము సహరలో పెట్టిన రూపాయలు రెక్కలు ముక్కలు చేసుకొని దాచుకున్న డబ్బులు మాకు వచ్చే విదంగా చూడాలని చేస్తున్న వారి అర్థ నాదాలు మిన్నంటాయి





# ఐశ్వర్య రాజేష్‌తో వెంకటేశ్ మెలోడి సాంగ్

వెంకటేశ్ ఫ్యామిలీ సినిమా చేస్తే హిట్ పక్కా. కాస్త విరామం తర్వాత ఆయన లవ్లీ హస్బెండ్‌గా కనిపించనున్నారు. అపజయం ఎరుగని అనిల్ రావిపూడి దర్శకత్వంలో ప్రతిష్టాత్మక శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్ పతాకంపై దిల్ రాజు సమర్పణలో, శిరీష్ ఈ సినిమాని నిర్మిస్తున్నారు. ఈ చిత్రం తాజా షెడ్యూల్ ప్రస్తుతం పొల్లాచ్చిలో జరుగుతున్నది. అక్కడి అందమైన ప్రదేశాల్లో వెంకటేశ్, ఐశ్వర్య రాజేష్‌లపై బ్యూటిఫుల్ మెలొడి సాంగ్‌ని దర్శకుడు అనిల్ రావిపూడి చిత్రీకరిస్తున్నారు. భాస్కరభట్ల రాసిన ఈ పాటను భీమ్స్ సిసిరోలియో స్వరపరిచారు. భార్యాభర్తల ప్రేమను తెలిపే ఉత్తమమైన పాటల్లో ఇది ఒకటిగా నిలుస్తుందని, సంగీతం, సాహిత్యంతోపాటు కొరియోగ్రాఫర్ భాను మాస్టర్ లవ్లీ డాన్స్ మూమెంట్స్ ఈ పాటకు హైలైట్‌గా నిలుస్తాయని మేకర్స్ చెబుతున్నారు. వెంకటేశ్ మాజీ పోలీసు అధికారిగా నటిస్తున్న ఈ చిత్రంలో ఆయన భార్యగా ఐశ్వర్య రాజేష్, మాజీ ప్రేయసిగా మీనాక్షి చౌదరి కనిపించనున్నారు. ఉపేంద్ర లిమాయే, రాజేంద్రప్రసాద్, సాయికుమార్, నరేశ్, తదితరులు ఇతర పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: సమీర్‌రెడ్డి.




# ఓటీటీలోకి 'గాడ్జిల్లా వర్సెస్ కాంగ్'.. స్ట్రీమింగ్ ఎప్పుడంటే.?

హాలీవుడ్ నుంచి వచ్చిన గాడ్జిల్లా చిత్రాలకు ఉండే క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. విజువల్ వండర్ గా తెరకెక్కే ఈ సినిమాలు ప్రపంచవ్యాప్తంగా విడుదలై సంచలన విజయాలను అందుకోవడమే కాదు.. భారీ వసూళ్లను కూడా రాబడుతూ రికార్డ్సను క్రియేట్ చేస్తుంటాయి. మాన్‌స్టర్ యూనివర్స్‌లో భాగంగా ఇప్పటివరకు ఈ ఫ్రాంచైజీ నుంచి 4 సినిమాలు రాగా ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకున్నాయి. అయితే రీసెంట్‌గా ఈ ఫ్రాంచైజ్ నుంచి వచ్చి బ్లాక్ బస్టర్ అందుకున్న చిత్రం గాడ్జిల్లా కాంగ్: ది న్యూ ఎంపైర్ ఆడమ్ విన్ గార్డ్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం ఏప్రిల్ 12 2024న ఇంగ్లీష్‌తో పాటు, తమిళ్, హిందీ, తెలుగు తదితర భాషల్లో ప్రపంచ వ్యాప్తంగా విడుదలై మంచి విజయాన్ని అందుకుంది. అయితే తాజాగా ఈ చిత్రం ఓటీటీ లాక్ చేసుకుంది. ప్రముఖ ఓటీటీ వేదిక జియో సినిమాలో ఆగష్టు 29 నుంచి ఇంగ్లీష్‌తో పాటు హిందీ, తమిళం, తెలుగు, కన్నడ, బెంగాలీ మరియు మరాఠీ భాషలలో స్ట్రీమింగ్ కాబోతున్నట్లు జియో ఎక్స్ వేదికగా పోస్ట్ చేసింది.




# లాల్ సింగ్ చద్దా నా వల్లే ఫ్లాప్ అయ్యింది



బాలీవుడ్ మిస్టర్ పర్ఫెక్షనిస్ట్ ఆమీర్ ఖాన్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం 'సితారే జమీన్ పర్'. 'తారే జమీన్ పర్' సినిమాకుసీక్వెల్ లాగా వస్తున్న ఈ చిత్రం ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటుంది. ప్రసన్న దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమా క్రిస్మస్ కానుకగా ప్రేక్షకుల ముందుకు రానుంది. అయితే ఈ సినిమాకు ముందు చాలా రోజులు అమీర్ గ్యాప్ తీసుకున్న విషయం తెలిసిందే. 2022లో 'లాల్ సింగ్ చద్దా' సినిమాతో అమీర్ ఖాన్ ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. ఎన్నో ఆశలతో రూపొందించిన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద అపజయం పాలవడంతో అమీర్ నిరాశ చెందారు. అయితే తాజాగా ఈ సినిమా పరజయంపై స్పందించాడు అమీర్ ఖాన్. బాలీవుడ్ నటి రియా చక్రవర్తితో కలిసి ఒక టాక్ షోలో పాల్గొన్న ఆమీర్ 'లాల్ సింగ్ చద్దా' డిజాస్టార్ అవ్వడం గురించి స్పందిస్తూ.. లాల్ సింగ్ చద్దాలో నా పెర్ఫార్మెన్స్ చాలా ఎక్కువ అయ్యింది. ఫారెస్ట్ గంప్‌లో టామ్ హాంక్స్ చాలా అద్భుతంగా నటించాడు. అతడు నటిస్తున్నప్పుడు అందరు తనతో కలిసి ట్రావెల్ చేశారు. నా అంచనా ప్రకారం నా నటన వల్లనే లాల్ సింగ్ చద్దా ఫ్లాప్ అయ్యింది. అందుకే జనాలు కనెక్ట్ కాలేదు అయితే ఈ తప్పును 'సితారే జమీన్ పర్'లో చేయను అని అనుకుంటున్నాను. ఏమవుతుందో చూడాలి అంటూ ఆమీర్ చెప్పుకోచ్చాడు.



# 'ముఫాసా'కి మహేష్ బాబు గొంతు



టాలీవుడ్ సూపర్ స్టార్ మహేష్‌బాబు హాలీవుడ్ విజువల్ వండర్ 'ముఫాసా: ది లయన్ కింగ్' తెలుగు వెర్షన్‌కు డబ్బింగ్ చెప్పాడు. ఇందుకు సంబంధించిన ట్రైలర్‌ను మేకర్స్ తాజాగా విడుదల చేశారు. హాలీవుడ్ బ్లాక్ బస్టర్ 'ది లయన్ కింగ్' సినిమాకు 'ముఫాసా: ది లయన్ కింగ్' అంటూ ప్రీక్వెల్ వస్తున్న విషయం తెలిసిందే. ఇక ఈ చిత్రం డిసెంబర్ 20న ప్రేక్షకుల ముందుకు రానుంది. తాజాగా ఈ మూవీ ట్రైలర్‌ను విడుదల చేయగా.. యూట్యూబ్‌లో రికార్డు వ్యూస్‌తో దూసుకుపోతుంది.లయన్ కింగ్ సినిమాకు ఇండియాలో కూడా ఫ్యాన్స్ ఉన్న విషయం తెలిసిందే. ది లయన్ కింగ్ చిత్రం ఇండియాలో మంచి కలెక్షన్లు సాధించింది. అయితే ఈ సినిమాకు తెలుగుతో పాటు హిందీ తదితర భాషల్లో అక్కడి నటులతో డబ్బింగ్ చెప్పిస్తున్నారు మేకర్స్. ఇప్పటికే హిందీలో షారుఖ్ ఖాన్ ముఫాసా పాత్రకు డబ్బింగ్ చెప్పగా.. తాజాగా తెలుగులో అగ్రకథానాయకుడు మహేశ్ బాబు తన గాత్రాన్ని అందించారు. ఈ మూవీలో అడవి రాజు అయిన ముఫాసా పాత్రకు మహేశ్ డబ్బింగ్ చెప్పగా.. పుంబా కోసం బ్రహ్మానందం, టిమోన్ పాత్ర కోసం అలీ తమ వాయిస్‌ను అందిస్తున్నారు. తాజాగా తెలుగు వెర్షన్‌కు సంబంధించిన ట్రైలర్‌ను మహేశ్ బాబు ఎక్స్ వేదికగా విడుదల చేశారు. తెలుగులో ముఫాసా పాత్రకు వాయిస్‌ని అందించినందుకు చాలా సంతోషంగా ఉంది. ఇది నాకు చాలా ప్రత్యేకమైనది అంటూ ప్రిన్స్ రాసుకోచ్చాడు. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. మొదటి రెండు పార్ట్‌లలో అడవికి రారాజుగా ఉన్న ముఫాసా తన రాజ్యాన్ని కాపాడుతూ ఉండడం అతడికి సింబా అనే కుమారుడు జన్మించడం చూడవచ్చు. అయితే ఈ ప్రీక్వెల్‌లో ముఫాసా అడవికి రాజుగా అసలు ఎలా ఎదిగాడు అతడికి సోదరుడు ఉన్న టాకా ఎలా చనిపోయాడు. అలాగే ముఫాసా చంపాలని చూస్తున్నా స్కార్ ఏం చేశాడు అనేది సినిమా స్టోరీ. ఫొటో రియలిస్టిక్ టెక్నాలజీతో వస్తున్న ఈ సినిమాకు అకాడమీ అవార్డ్ విజేత బేరీ జెంకిన్స్ దర్శకుడు ఆరోన్ స్టోన్, కెల్విన్ హ్యారిసన్ జూనియర్ తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

# సెట్‌లోకి వస్తూనే ఎనర్జీని తెస్తారు



'పాన్‌ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా నటిస్తున్న సినిమా ద్వారా టాలీవుడ్‌కి పరిచయం అవుతున్నాను. ఆ ఫీలింగే చెప్పలేని సంతోషాన్నిస్తోంది' అంటూ సంబరపడిపోతున్నది అందాలభామ మాళవిక మోహనన్. ప్రభాస్, మారుతిల 'రాజా సాబ్' సినిమా ద్వారా మాళవిక టాలీవుడ్‌కి పరిచయమవుతున్న విషయం తెలిసిందే. తాజాగా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో 'రాజా సాబ్' సినిమా గురించి, ప్రభాస్ గురించి ఆసక్తికరంగా మాట్లాడింది మాళవిక. 'ప్రభాస్ పెక్యులర్ పర్సన్. సెట్‌లోకి వస్తూనే ఎనర్జీని తెస్తారు. పనిని భారంగా కాకుండా ఎంజాయ్ చేస్తూ చేస్తారు. అసలు పాన్‌ఇండియా సూపర్‌స్టార్ అన్న గర్వం ఆయనలో ఏ మాత్రం కనిపించదు. అందరినీ ఆప్యాయంగా పలకరిస్తారు. ఆయన సినిమా ద్వారా టాలీవుడ్‌కి పరిచయం అవుతున్నందుకు చెప్పలేనంత ఆనందంగా ఉంది. ఈ సినిమా తప్పకుండా బ్లాక్‌బాస్టర్ అవుతుంది' అంటూ చెప్పుకొొచ్చింది మాళవిక మోహనన్. తాజాగా ఈ మలయాళ మందారం.. విక్రమ్ 'తంగలాన్'లో ఆరతి పాత్రలో తళుక్కున మెరిసింది. ప్రేక్షకుల నుంచి కూడా మంచి మార్కులే సొంతం చేసుకుంది.

## జనవరి నుంచి స్పిరిట్ షూటింగ్!


'కల్కి 2898ఏడీ'తో బాక్సాఫీస్ రికార్డులను బద్దలు కొట్టేశాడు ప్రభాస్. ఓటీటీలో కూడా 'కల్కి' చేస్తున్న హంగామా మామూలుగా లేదు. త్వరలో ప్రభాస్ నుంచి మరిన్ని అద్భుతాలు రానున్నాయి. వాటిల్లో ఒకటి 'స్పిరిట్'. సందీప్‌రెడ్డి వంగా దర్శకత్వం వహించనున్న ఈ సినిమా విషయంలో ఓ తాజా అప్‌డేట్ వెలుగు చూసింది. స్పిరిట్' షూటింగ్‌ని వచ్చే ఏడాది జనవరి నుంచి మొదలుపెట్టనున్నారట సందీప్‌రెడ్డి. ఈ లోపు ప్రభాస్ తన ఇతర ప్రాజెక్టులు పూర్తి చేసుకుంటారు. పాన్ ఆసియా లెవల్లో తెరకెక్కనున్న 'స్పిరిట్' షూటింగ్‌ని నిరవధికంగా ఏడాది పాటు ప్లాన్ చేశారట సందీప్‌రెడ్డి. 2026 జనవరిలో సినిమాను విడుదల చేసేందుకు ఆయన కసరత్తులు చేస్తున్నట్టు తెలుస్తున్నది. ఇందులో ప్రభాస్ పవర్‌ఫుల్ పోలీస్ పాత్ర లో నటించనున్నారు. త్రిష కథానాయికగా ఎంపికైనట్టు వార్తలు వస్తున్నాయి. మొత్తానికి సందీప్ సాలిడ్ ప్లానింగ్ తోనే ఉన్నాడని చెప్పొచ్చు.

# ఓటీటీలోకి వచ్చేసిన బాలీవుడ్ సూపర్ హిట్ మూవీ 'ముంజ్యా'

బాలీవుడ్ నటి శార్వారీ వాఘ్, అజయ్ వర్మ ప్రధాన పాత్రలలో నటించిన రీసెంట్ బ్లాక్ బస్టర్ చిత్రం 'ముంజ్యా'. ఆదిత్య చోప్రా ఫిల్మ్స్ యూనివర్స్ రూపొందించిన స్పై యూనివర్స్‌లో భాగంగా వచ్చిన ఈ చిత్రం హారర్ కామెడీ ఎంటర్‌టైనర్‌గా వచ్చి రూ.100 కోట్ల కలెక్షన్లు సాధించడమే కాకుండా మంచి సూపర్ హిట్‌ను సొంతం చేసుకుంది. ఇక ఈ సినిమాకు ఆదిత్య సర్పోత్దార్ దర్శకత్వం వహించాడు. అయితే ఈ సినిమా తాజాగా ఓటీటీలోకి వచ్చేసింది. ప్రముఖ ఓటీటీ వేదిక డిస్నీ ప్లస్ హాట్ స్టార్ లో ఈ సినిమా ప్రస్తుతం స్ట్రీమింగ్ అవుతుంది. ఈ విషయాన్ని మేకర్స్ సోషల్ మీడియా వేదికగా వెల్లడించారు. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. బిట్టు (అభయ్ వర్మ) తనకు నచ్చనట్లు బ్రతుకుదాం అనుకుంటాడు. అయితే బిట్టు తల్లి పమ్మి (మోనా సింగ్)కి అతిజాగ్రత్త ఎక్కువ. అందుకే బిట్టును తనకు నచ్చినట్టుగా బ్రతకనివ్వదు. కానీ బిట్టు మాత్రం స్వేచ్ఛగా ఉండాలని కలలు కంటుంటాడు. బిట్టు, పమ్మి కలిసి తమ ఊరిలో ఒక పెళ్లి కోసం వెళ్తారు. అదే సమయంలో ఎంతోకాలంగా తన కోరికను తీర్చుకోవడానికి ఎదురుచూస్తున్న ముంజ్య అనే ఒక పిల్ల దెయ్యం.. బిట్టు వెంటపడుతుంది. తనకు మాత్రమే కనిపిస్తూ తనను టార్చర్ చేస్తుంటుంది. అయితే అసలు ముంజ్య ఎవరు. బిట్టు వెనక మాత్రమే ఎందుకు పడుతుంది. అనేది తెలియాలంటే సినిమా చూడాల్సిందే.







**MUNICIPAL COUNCIL : MANIKONDA**
**RANGA REDDY DISTRICT**
**SPEAKING ORDER**

**Lr.No.6806/TP/MC/MNK/2024** **Date: 23-08-2024.**

**Sub:** Manikonda Municipality - Chitrapuri Colony - objection raised by Sri O. Kalyan on un-authorized construction of 225 ROW houses at Chitrapuri Colony – Speaking orders issued -Reg.

**Ref:** 1. Complaint of Sri O. Kalyan Babu dt.05.08.2024.
2. File No. 2680/Comp/SKP/Plg/HMDA/2022 dt 18-01-2023 of the Metropolitan Commissioner, HMDA.

<<<<>>>>

Whereas the Metropolitan Commissioner, HMDA vide reference cited has issued notice to the President, Telugu Cine Workers Co-operative Housing Society Ltd, Chitrapuri Colony, to submit explanation on the complaint filed vide reference 1st cited and also not to proceed with any constructions of ROW houses failing which action shall be taken as per Rules in vogue. It was also directed to this office not to allow any further construction of ROW houses.

Further, this office vide reference 1st cited has received a complaint from Sri. O. Kalyan, wherein he has requested to take necessary action against the 225 ROW Houses which was constructed against the G.O.MS.No. 658 Revenue (ASN-III) Department Date.04.07.2024.

Accordingly, this office has inspected the site and noticed that the executive committee of Telugu Cine Workers Cooperative Housing Society Ltd, has constructed the ROW Houses by violating the orders of the Government vide G.O.MS.No.658 Revenue (ASN-III) Department, Date.04.07.1994 and permission issued by the HMDA vide Proc.No.2920/GHS/COA, Dt.16.03.2009.

Further, it is also observed that, you have illegally/unauthorizedly deviated to the above construction by adding extra built up area and also some illegal constructions were taken up over the permitted floors.

Therefore, you are hereby directed to submit the Revised approval copy of existing built up area of the 225 ROW Houses and also to remove the additional construction made if any on the said ROW Houses with in (15) days failing which necessary action will be taken up to remove/demolished the unauthorized constructions, as per the Telangana Municipalities Act- 2019. Further, Inspite of issuing this notice if the society failed to comply the directions, the matter may be forwarded to the HYDRA for taking necessary action in the matter.

MUNICIPAL COMMISSIONER
MANIKONDA MUNICIPALITY

To,
The President, Telugu Cine Workers Co-operative Housing Society Ltd,
Chitrapuri Colony, Nanakramguda, RR District-500008.






**చీఫ్ ఎడిటర్**
**కట్టా రాఘవేంద్రరావు**
**9063524196, 9908658888**












మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

# కూల్చుకుంటారా కూల్చమంటారా!!

చిత్రపురి లో కార్మికుల నిరసనల ఫైల్ పోటోస్

## రోహౌస్" గద్దలకు మున్సిపల్ నోటీసులు

## "నేటిధాత్రి" తో గద్దల పుట్టలు బద్దలు

## "నేటిధాత్రి" సాధించిన అక్షర విజయం

- కార్మికులకు జరిగిన అన్యాయంపై "నేటిధాత్రి" అక్షర సమరం.
- ఎన్ని అవరోధాలెదురైనా వెనక్కి తగ్గని "నేటిధాత్రి" అక్షర పోరాటం.
- అడుగడుగునా ఎదురైన అవాతంతరాలను అక్షరాలతో తిప్పి కొట్టిన వైనం.
- గద్దలకు ప్రశ్న లేకుండా చేసిన "నేటిధాత్రి"అక్షర గాండీవం.
- బెదిరింపులను కూడా లెక్క చేయక ఎదిరించి నిలిచిన "నేటిధాత్రి" అక్షరం.
- ఇలాంటి వార్తలు లక్షలు చూశామని హేళన చేసిన గద్దల పైత్యం.
- "నేటిధాత్రి"ని రాత్రిలో కలిపేస్తామన్న గద్దల గూండాయిజం.
- "రో హౌస్" ల కూల్చివేతకు రంగం సిద్ధం.
- త్వరలో "రో హౌస్" లు నేలమట్టం.-"నేటిధాత్రి"కి అభినందన వెల్లువ.
- మీడియా వర్గాల నుంచి "నేటిధాత్రి"కి అందిన శుభాకాంక్షలు.
- చిత్రపురిలో గద్దల ఊడలమర్రి!
- 'రో హౌస్" ల పేరుతో జొరబడిరి
- కార్మికుల కష్టం దోచుకునిరి.
- చీమల్లాంటి కార్మికుల పొట్టకొట్టిరి.
- పాముల్లా మారి పుట్టలో దూరిరి.
- కూల్చివేతలతో ఉక్కిరిబిక్కిరి.
- అమాయకుల ఉసురుపోసుకుంటే అంతే మరి.
- నోటీసులే కాదు, "రో హౌస్" లు నేలమట్టమైన నాడే అసలు విజయం.
- చిత్రపురిలో కార్మికులందరికీ సొంత ఇంటి కల నెరవేరిన నాడే అసలు వేడుక.
- అప్పటి వరకు నేటిధాత్రి అక్షర పోరాట ప్రయాణం ఆగదు.
- కార్మికుల కల నెరవేర్చే దాక నేటిధాత్రి పోరు ఆగదు.

హైదరాబాద్,నేటిధాత్రి:

నేటిధాత్రి అక్షర విజయంలో కలికితురాయి చిత్రపురి రోహౌజ్‌లపై పోరాటం. నేటిదాత్రి ఆశించిన రోజు, పోరాటానికి విజయం దక్కిన రోజు రానే వచ్చింది. చిత్రపురిలో రోహౌజ్‌ల నిర్మాణం అక్రమం. దుర్మార్గం. వాటిని ఆపేందుకు శతవిదాల నేటిధాత్రి అనేక సార్లు ప్రయత్నం చేసింది. అంతిమంగా నేటిధాత్రి అక్షరం విజయం సాధించింది. తాజాగా ఓ ఆరు రోహౌజ్‌ల కూల్చివేతలో సినీ గద్దల పుట్టలు బద్దలయ్యాయి. ఇక చిత్రపురిలో అక్రమంగా నిర్మాణం జరిగిన రోహౌజ్‌లను కూల్చుకుంటారా? లేక మమ్మల్నే కూల్చమంటారా? అంటూ మణికొండ మున్సిపాలిటీ నోటీసులు జారీ చేసింది. పదిహేను రోజుల సమయం మాత్రమే ఇచ్చింది. ఆ లోపు అక్రమ నిర్మాణాలను స్వయంగా ఆక్రమణ దారులే తొలగించుకోవాలి. లేకుంటే బుల్డోజర్లు వస్తాయి. క్షణాల్లో నేల మట్టం చేస్తాయి. కార్మికుల కోరిక నెరవేరుతుంది. కాని కలలు నెరవేరో రోజు ఇంకా రావాలి. రోహౌజ్‌ల కూల్చివేతలు పూర్తి కావాలి. అక్కడ కార్మికుల కోసం అప్పార్టుమెంట్ల నిర్మాణం జరిగినప్పుడే నేటిధాత్రి అక్షర పోరాటానికి పరిపూర్ణమైన విజయం దక్కినట్లౌవుంది. ఒక రకంగా చెప్పాలంటే నేటిధాత్రి అక్షర సమరంలో సెకండ్ ఇన్నింగ్స్ ఇప్పుడే మొదలౌతుంది. రో హౌజ్‌ల కూల్చివేతతోనే కార్మికులకు న్యాయం జరిగినట్లు కూడా. చిత్రపురి సొసైటీలో వున్న కార్మికులందరికీ ఫ్లాట్లు దక్కినప్పుడే నిజమైన విజయం. కార్మికుల జీవితాల్లో అసలైన పండుగ. ఇంతదూరం రావడానికి ఎంతో సమయం పట్టింది. ఏళ్ల తరబడి పోరాటం సాగింది. అందరూ కార్మికులకు అన్యాయం జరిగిందన్నవారే కాని, కలిసి వచ్చిన వారు లేరు. వారి పక్షాన నిరంతర పోరాటం చేసిన వారు ఎవరూ లేదు. సినీ కార్మిక నాయకులు కూడా గద్దల ప్రలోభాలకు లొంగిపోయారు. వారికి కలిసి వచ్చే అవకాశాలను అందుకుంటూ కార్మికులను మోసం చేశారు. కాని మొదటి నుంచి చివరి దాకా కార్మికుల పక్షనా నిలిచింది ఒక్క నేటిధాత్రి మాత్రమే...ఇన్నేళ్లుగా చిత్రపురిపై అలుపెరగని అక్షర పోరు సలిపిన నేటిధాత్రిని సినీ కార్మిక లోకం అభినందించింది. తమకు తోడుగా నిలిచిందుకు కృతజ్ఞతలు తెలుపుతున్నారు. కార్మికుల్లో హర్షాతిరేకాలు వ్యక్తమౌతున్నాయి. ఎక్కే మెట్లు దిగే మెట్లు అన్నట్లు ఎన్ని మీడియా సంస్థలకు తమ గోడు వినిపించినా పట్టించుకున్నవారు లేదు. అడపా దడపా తప్ప, నిరంతరం కార్మికుల పక్షాన నిలిచిన వారు లేరు. కాని ఒక్క నేటిధాత్రి మాత్రమే ఇంత కాలం నిరంతరం వారి సమస్యలను రాస్తూ వచ్చింది. చిత్రపురిలో జరుగుతున్న కుట్రలను బైట పెడుతూ వచ్చింది. కార్మికులను ఎప్పటికప్పుడు చైతన్యం చేస్తూ వచ్చింది. కార్మికుల్లో ఆత్మ విశ్వాసం నింపుతూ వచ్చింది. వారికి మనో ధైర్యాన్ని పంచుతూ వచ్చింది. వారిలో నిరాశానిస్పృహలు ఆవహించకుండా తోడుగా వుంటూ వచ్చింది. అదీ నేటిధాత్రి నిబద్దత. అందుకే కార్మిక లోకానికి చిత్రపురిలో విజయం వరించింది. చిత్రపురి కార్మికులదే అన్నది ప్రపంచానికి తెలిసేలా చేసింది. అందుకే కార్మికుల పాలిట నేటిధాత్రి అక్షర బందువైంది. వారి జీవితాల్లో వెలుగులు నిండాలన్న లక్ష్యంతోనే నిబద్దతను అక్షరాయుధంగా మార్చుకున్నది. ఎట్టకేలకు వారికి ఒక శుభ సంకేతం అందేందుకు నిర్వరామ పోరాటం నేటిధాత్రి సాగించింది.

**ఒక దశలో ఇక తమకు న్యాయం జరదన్న దిగులుతో జీవితాలపై నిరాశ నిసృహలు కమ్ముకున్న సమయంలో బాధిత కార్మికులు నేటిధాత్రిని ఆశ్రయించారు.**

వారికి జరిగిన అన్యాయం గురించి వివరించారు. వారు పడిన బాధలను వెలుబుచ్చారు. నాటి నుంచి కార్మికుల పక్షాన నేటిధాత్రి అక్షర పోరాటం మొదలు పెట్టింది. ఏనాడైతే తొలు పలుకు రాసిందో, నాటి నుంచి నేటి వరకు వెనుకడుగు వేయలేదు. ఎవరికీ వెరవలేదు. ఎవరికీ తలవంచలేదు. ఎవరి బెదిరింపులకు అదిరిపోలేదు. చిత్రపురిలోని రోహౌజ్‌ల జోలికి వస్తే చూస్తూ ఊరుకోమంటూ హెచ్చరించిన వాళ్లున్నారు. బెదిరించిన వాళ్లున్నారు. నేటిధాత్రి కార్యాలయం మీద దాడి చేస్తామన్నవాళ్లున్నారు. చిత్ర పురి గురించి ఇకపై రాస్తే సహించేది లేదన్న వారున్నారు. ఇలా కొన్నేళ్లుగా సినీ గద్దల నుంచి ఏదో రకమైన హెచ్చరికలు వస్తూనే వున్నా, నేటిధాత్రి అక్షర పోరు ఆపలేదు. న్యాయం కోసం, ధర్మం కోసం, కార్మికుల శ్రేయస్సుకోసం జరిపే అక్షర పోరాటంలో ఏనాటికైనా విజయం దక్కుతుందని, రోహౌజ్‌ల స్థలం మళ్లీ కార్మికులకు చెందుతున్న నమ్మకంతో ముందుకు సాగింది. చిత్రపురికి పడిన తొలి అడుగు నుంచి ఇప్పటి వరకు జరుగుతున్న ప్రతి కదలికను నేటిధాత్రి రూస్తూనే వచ్చింది. ఇలాంటి పత్రికలు, వార్తలు చాలా చూశమంటూ హేళన చేసిన సినీ గద్దలున్నారు. నేటిధాత్రి ప్రతినిధులు కనిపిస్తే దాడులు చేయాలని చూసిన వారున్నారు. అయినా నేటిధాత్రి ఎవరినీ లెక్క చేయలేదు. కార్మికుల పక్షాన పోరాటం ఒక్కటే అక్షర ప్రయాణానికి మార్గం చేసుకున్నాము. కేవలం కార్మికుల సంక్షేమం కోసం, వారి మనుగడ కోసం, బతుకుపోరాటంలో నీడ కోసం ఉదాత్తుడైన సినీ పెద్ద ప్రభాకర్ రెడ్డి చూపిన చొరవ తమకు వరంగా మారుతుందని ఎన్నో కలలుగన్నారు. ఆయన వేసిన మార్గం, బతుకు తెరువుకు ఆయన చూపిన దారిని కూడా కొందరు సినీ గద్దలు మూసేశారు. కార్మికులను కనీసం మనుషులుగా చూసేందుకు కూడా ఇష్టపడరు. ఇది ఆనాటి నుంచి కార్మికుల పట్ల సినీ పెద్దలలో వున్న అహంకారానికి, ఆధిపత్యానికి నిదర్శనం. అలాంటి వారి జీవితాలను ఒక నీడ చూపాలని, కనీసం వారికి ఉపాధి కరువైన సమయంలో కూడా గూడు లేని జీవితాలు కాకూడదని ప్రభాకర్‌రెడ్డి అప్పటి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పెట్టారు. అంతే కాకుండా తన సొంత భూమిని కూడా కార్మికులు ఇచ్చారు. దాంతో ప్రభుత్వం స్పందించి, సినీ పరిశ్రమ హైదరాబాద్‌కు రావాలన్న ఆలోచనతో 69 ఎకరాల స్థలమిచ్చారు.

**అప్పుడే సినీ పెద్దలకు కన్ను కుట్టింది. అందులో తమకూ వాటా కావాలని కన్నేశారు.**

కార్మికులకు అందాల్సిన భూమిలో 14 ఎకరాలు నొక్కేశారు. సొసైటీని గుప్పిట్లో పెట్టుకొని విల్లాల్లాంటి రోహౌజ్‌లను నిర్మాణం చేసుకున్నారు. అవి అక్రమం..అన్యాయం...దోడీపికి నిదర్శనం. అసలు సినీ కార్మికుల భూమి మీద కన్నేయడమే పెద్ద తప్పు. అయినా సిగ్గూ ఎగ్గూ లేకుండా కార్మికుల నోటి కాడి కూడును లాగేసినట్లు, 14 ఎకరాలు అప్పనంగా తీసేసుకున్నారు. నిజానికి సినీ పరిశ్రమలో అందరూ ఒక్కటే అని గొప్పగా చెప్పుకునే సోకాల్డ్ గద్దలు, కార్మికులలో ఒకరుగా అప్పార్టుమెంట్లలో ఫ్లాట్లు తీసుకుంటే సమస్య ఇంత దూరం వచ్చేది కాదు. కార్మికులకు అన్యాయం జరిగేది అసలే కాదు. కాని కార్మికులను అంటరానివారిగా వారి ఫ్లాట్లకు దూరంగా, ప్రత్యేకంగా విల్లాల నిర్మాణం చేసుకున్నారు. వాటికి ఎలాంటి అనుమతులు లేవు. అయినా కట్టుకున్నారు. తమను ఎవరు ప్రశ్నిస్తారనే ధైర్యం. సినీ పెద్దల జోలికి ఎవరూ రారన్న అహంకారు. ప్రభుత్వాలు కూడా తమతో స్నేహంగా వుంటాయన్న అతివిశ్వాసం. తమతోనే ప్రభుత్వానికి అవసరం అన్న అతి ధీమాతో ఇప్పటి వరకు సినీ గద్దలు ఆలోచించారు. ప్రజలే కాదు, పాలకులైనా సరే తమను సెలబ్రిటీలుగా గుర్తిస్తారన్న అహంకారంతో కార్మికులను అన్యాయం తలపెట్టారు. కాని సినీ పరిశ్రమలో చిన్న చిన్న వేషాలైనా సరే, తెర మీద కనిపించాలన్న కోరిక కొందరిదైతే, సినిమాలో బాగమైతే చాలు అనుకొని కళామతల్లికి సేవ చేశారు. కష్టాలెన్నొ భరించారు. లైట్లు మోశారు. నటులకు గొడుగులు పడుతూ, ఆఖరుకు సినీ పెద్దల బూట్లు కూడా మోసేందుకు కూడా వెనుకాడక సినీ రంగంలో పనిచేశారు. అలాంటి వారి భూమిని కూడా లాక్కొని కార్మికుల ఆత్మగౌరవం ముందు సినీ గద్దలు ఇప్పుడు తలదించుకునే పరిస్దితి కొని తెచ్చుకున్నారు. నీతులు చెప్పినట్లే చెబుతూ కార్మికుల స్థలం కొట్టేసిన వాళ్లే రోహౌజ్‌లలో ఎక్కువగా వున్నారు. కార్మికుల పక్షాన నిలుస్తామని నమ్మించిన వాళ్లే వాటి దోపిడికీ తెగబడ్డారు. ఇప్పుడు తలెత్తుకోలేని స్దితిని తెచ్చుకున్నారు.











**Printed, Published & owned by Katta Raghavender Rao,** Printed at S.V. Offset Printers, H.No. 7-1-133/3, Opp.New Bus Stand, Laxmipuram,Hanamkonda, Warangal Urban-506001. Telangana State. & Published from, H.No 7-1-133/3. Opp New Bus Stand, Laxmipuram, Hanamkonda, Warangal Urban-506001. Telangana State.
**Editor : Katta Raghavender Rao, RNI No. AP TEL 2005/15537. E-mail :** netidhatrisv@gmail.com Cell : 9908658888, 8297779999